అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..




## ఢిల్లీకి వెళ్లిన సిఎం రేవంత్




WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103



సంపుటి - 2 సంచిక -33 బుధవారం 2 ఏప్రిల్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


# దుష్ప్రచారంతోనే భూవివాదం

వాటిపై పూర్తి చట్టబద్ధమైన హక్కులు మాకే

అక్కడ అభివృద్ధితో పెద్దఎత్తున ఉద్యోగ కల్పన

- 400 ఎకరాలపై సుదీర్ఘ చర్చలో ప్రభుత్వం స్పష్టీకరణ
- మంత్రులు, పర్యావరణవేత్తలతో ముఖ్యమంత్రి సమీక్ష
- అడవి అనగల అర్హతలన్నీ ఆ భూములకున్నాయి
- యథాతథంగా ఉంచాలి: హెచ్‌సీయూ, పర్యావరణవేత్తలు
- యూనివర్సిటీ ఇంచు భూమినీ ప్రభుత్వం గుంజుకోలేదు
- కొంతమంది కోసం రాష్ట్ర సంపదను తాకట్టు పెట్టం: భట్టి
- బీఆర్ఎస్ హయాంలో ఆ భూములపై కుట్ర: పొంగులేటి
- వర్సిటీ భూములకు టైటిల్ డీడ్ యోచన: శ్రీధర్‌బాబు



**హైదరాబాద్,ఏప్రిల్1(జర్నలిస్ట్ వార్త):** కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిపై ప్రతిపక్షాలు, విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్షించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, సీతక్క, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ కోదండరామ్, ప్రొఫెసర్ హరగోపాల్, పర్యావరణవేత్త నర్సింహారెడ్డి, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అధికారులు తదితరులు సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివాదానికి కారణమైన భూమిపై కూలంకషంగా చర్చ జరిగింది. అటు ప్రభుత్వం, ఇటు హెచ్‌సీయూ అధికారులు భూమికి సంబంధించి తమ వద్ద ఉన్న రికార్డులు, పత్రాల ఆధారంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆ భూమిపై పూర్తి హక్కులు తమకే ఉన్నాయని ప్రభుత్వం వాదనలు వినిపించింది. అక్కడ అభివృద్ధి పనులు చేపడితే ఉద్యోగ కల్పనకు పెద్దఎత్తున అవకాశాలు ఉంటాయని స్పష్టం చేసినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

# 2026 నాటికి నక్సలిజం నిర్మూలనే లక్ష్యం

### నక్సల్స్ ప్రభావిత జిల్లాల సంఖ్య ఆరుకు చేరిక

### హోంమంత్రి అమిత్ షా వెల్లడి



**న్యూఢిల్లీ, ఏప్రిల్1(జర్నలిస్ట్ వార్త):** 2026 నాటికి దేశంలో నక్సలిజాన్ని మోదీ ప్రభుత్వం పూర్తిగా నిర్మూలిస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. దేశంలో ప్రస్తుతం నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 నుంచి ఆరుకు తగ్గినట్లు వెల్లడించారు. నక్సల్ రహిత భారత్‌ను నిర్మించే దిశగా మనం మరో మైలు రాయిని చేరుకున్నామన్నారు. ఛత్తీస్‌గఢ్ అడవుల్లో గత కొన్ని రోజులుగా వరుస ఎన్‌కౌంటర్‌లు చోటు- చేసుకుంటున్న విషయం తెలిసిందే. మిగతాది 2లో...

# నేడు పార్లమెంట్ ముందుకు వక్ఫ్ బిల్లు

- సాధారణ మెజార్టీతో గట్టెక్కే చాన్స్ బిల్లును వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్
- పార్లమెంట్‌కు హాజరు కావాలని ఎన్‌డిఎ ఎంపిలకు ఆదేశం




**న్యూఢిల్లీ, ఏప్రిల్1(జర్నలిస్ట్ వార్త):** దేశ వ్యాప్తంగా చర్చంతా వక్ఫ్ బిల్లుపై జరుగుతున్న వేళ బుధవారం పార్లమెంట్ ముందుకు ఈ బిల్లు రానుంది. ఎన్‌డిఎకు ఉన్న బలం దృష్ట్యా ఈ బిల్లు ఆమోదం పొందుతుందని అంచనా వేస్తున్నారు. బిల్లు రానున్న క్రమంలో ఎన్‌డిఎ ఎంపిలంతా తప్పకుండా పార్లమెంట్‌కు హాజరు కావాలని ఆదేశాలు వెళ్లాయి. మిగతాది 2లో...

# సన్నబియ్యం పంపిణీలో తేడా రాకుండా చూడాలి

### కలెక్టర్లను ఆదేశించిన సిఎస్ శాంతికుమారి



హైదరాబాద్,: సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అన్ని మండల కేంద్రాల్లో నిర్వహించేందుకు మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలతో చర్చించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్లను సీఎస్ శాంతికుమారి ఆదేశించారు. సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని, మిగతాది 2లో...

# కాంగ్రెస్ పాలన వింతగా ఉంది

- రజతోత్సవ సభకు జనం ఆతృతతో ఎదురు చూస్తున్నారన్న కేసీఆర్
- బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలి వస్తారని వ్యాఖ్య
- ఎల్కతుర్తిలో బహిరంగ సభకు భూమి పూజ చేయనున్నట్లు వెల్లడి



**హైదరాబాద్, ఏప్రిల్1(జర్నలిస్ట్ వార్త):** కాంగ్రెస్ పాలన విచిత్రంగా ఉందని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర రావు అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ నేతలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బీఆర్ఎస్ రజతోత్సవ సభ కోసం ప్రజలు ఆతృతగా ఎదురు చూస్తున్నారని తెలిపారు. పార్టీ బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తారని చెప్పారు. మిగతాది 2లో...

# ఏప్రిల్ నెలాఖరు నాటికి బిజెపి కొత్త జాతీయ అధ్యక్షుడు



**ఏప్రిల్1(జర్నలిస్ట్ వార్త):** ఏప్రిల్ నెలాఖరు లోగానే భారతీయజనతా పార్టీ కొత్త జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకొనే అవకాశం ఉంది. 13 రాష్ట్రాలలో సంస్థాగత ఎన్నికలు పూర్తయిన తర్వాత 13 రాష్ట్రాలకు కొత్త అధ్యక్షుల పేర్లను పార్టీ ప్రకటిస్తుందని బీజేపీ వర్గాలవారు తెలిపారు. మిగతాది 2లో...

# ఢిల్లీ చేరుకున్న చిలీ అధ్యక్షుడు

### ప్రధాని మోడీతో భేటీ



**న్యూఢిల్లీ,, ఏప్రిల్1(జర్నలిస్ట్ వార్త):** చిలీ అధ్యక్షుడు గాబ్రియేట్ బోరిక్ ఫాంట్ భారత్ పర్యటనలో భాగంగా ఢిల్లీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో భారత ప్రధాని మోడీని ఆయన కలిశారు. ఇరు దేశాల నేతలు ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారని భారత విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ వెల్లడించారు.కాగా, భారత్ పర్యటనలో భాగంగా ఫాంట్ ఢిల్లీలోని మహాత్మాగాంధీ రాజ్‌ఘాట్‌కు చేరుకుని గాంధీజీకి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా 'చిలీ మంత్రులు, పార్లమెంటు-సభ్యుల బృందం ఢిల్లీలోని మహాత్మాగాంధీ గౌరవార్థం నిర్మించిన రాజ్‌ఘాట్ వద్ద చేరుకుని ఆయనకు నివాళులర్పించాము. భారతదేశం ఆయన వారసత్వాన్ని గుర్తుచేస్తుంది. ఈ సందర్భంగా మేము ఉమ్మడి ఆసక్తులను పంచుకోవడమే కాదు.. మా ప్రజల భవిష్యత్తు కోసం గొప్ప అవకాశాలనే కాదు.. ప్రాథమిక విలువలను పంచుకున్నాము' అని ఫాంట్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

# ఆక్రమణను అడ్డుకోండి

### కేంద్ర మంత్రులకు బీజేపీ ఎంపీల వినతి



**న్యూఢిల్లీ, ఏప్రిల్1(జర్నలిస్ట్ వార్త):** హెచ్‌సీయూ భూముల ఆక్రమణలను అడ్డుకోవాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్.. కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్‌కు బీజేపీ తెలంగాణ ఎంపీలు విజ్ఞప్తి చేశారు. 700 రకాల ఔషధ మొక్కలు, 220 రకాల పక్షులు, ఇతర జీవరాశులను కలిగి ఉన్న కంచ గచ్చిబౌలి భూములు హైదరాబాద్ పర్యావరణ సమతుల్యతకు ఎంతో అవసరమని కేంద్ర మంత్రులకు వివరించారు. ఆ భూములను రక్షించాలని కోరారు. కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఆధ్వర్యంలో ఎంపీలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఈటల రాజేందర్, ధర్మపురి అర్వింద్, డీకే అరుణ, రఘునందన్ రావు, గోడం నగేశ్ కేంద్ర విద్య, పర్యావరణ మంత్రులతో భేటీ అయ్యారు. హెచ్‌సీయూ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి.. రూ.వేల కోట్లు దండుకోవాలని సర్కారు చూస్తోందని భూపేంద్ర యాదవ్, ధర్మేంద్ర ప్రధాన్‌కు ఎంపీలు వివరించారు. కాగా, కంచ గచ్చిబౌలి భూములపై తక్షణమే నివేదిక పంపాలని కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రి భూపేంద్ర యాదవ్ సంబంధిత శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. నివేదిక అందిన తర్వాత తగిన చర్యలు తీసుకుంటామని ఎంపీలకు హామీ ఇచ్చారు.

# ప్రజలను హింసించే పాలన



- మూసీలో, హైడ్రాలో మూటల వేట
- హెచ్‌సియులో కాసుల వేట
- ప్రజాపాలకుడివా?రియల్ ఎస్టేట్‌బ్రోకర్‌వా?
- ఇది అప్రకటితఎమర్జెన్సీ అమలులో ఉన్నఇందిరమ్మ రాజ్యం
- హెచ్‌సియుభూముల వ్యవహారంపై ముఖమంత్రిరేవంత్‌రెడ్డి మీద విరుచుకుపడిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

జర్నలిస్ట్ వార్త



# 2026 నాటికి నక్సలిజం నిర్మూలనే లక్ష్యం

**(మొదటి పేజీ తరువాయి)**

నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌లో భాగంగా భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ కాల్పుల్లో అనేక మంది మావోలు హతమవుతున్నారు. ఈ నేపథ్యంలో మావోయిస్టుల ఏరివేతపై అమిత్ షా తాజాగా స్పందించారు. దేశంలో నక్సలిజాన్ని అంతం చేసేందుకు ఎన్డీయే ప్రభుత్వం కఠినమైన విధానాన్ని అవలంభిస్తున్నట్లు చెప్పారు. దేశంలో మావోయిస్టుల హింస, భావజాలాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని మోదీ నిర్ణయించుకున్నారని.. ఇందులో భాగంగా సురక్షిత భారత్‌ను నిర్మించడానికి తాము కృషి చేస్తున్నామని అన్నారు. భారత్‌లో నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 నుంచి ఆరుకు తగ్గాయి. తద్వారా కొత్త మైలురాయిని సాధించాం. మోదీ ప్రభుత్వం నక్సలిజం పట్ల కఠినమైన విధానాన్ని అవలంబిస్తోంది. మావోయిస్టుల హింస, భావజాలాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని మోదీ నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా సురక్షిత భారత్‌ను నిర్మించడానికి కృషి చేస్తున్నాము. 2026 మార్చినాటికి నక్సలిజాన్ని పూర్తిగా అంతం చేస్తాం' అని అమిత్ షా వ్యాఖ్యానించారు. హోంమంత్రిత్వ శాఖ రూపొందించిన నివేదికల ప్రకారం.. దేశంలో నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 ఉన్నాయి. అధికారిక రికార్డుల ప్రకారం..2015లో ఇవి 35 ఉండగా..2018 నాటికి 30కి తగ్గాయి. 2021నాటికి 25కు వచ్చాయి. తాజాగా వాటి సంఖ్య 6కు చేరింది. మరోవైపు రాష్ట్రంలో నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలను సమీక్షించేందుకు అమిత్ షా ఈనెల 4, 5 తేదీల్లో ఛత్తీస్‌గఢ్‌లో పర్యటించ నున్నారు. ఈ సందర్భంగా ఉన్నతస్థాయి సమావేశాలు నిర్వహించనున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ కార్యకలాపాలను సమీక్షించనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అనంతరం షా ఏప్రిల్ 7, 8 తేదీల్లో జమ్ముకశ్మీర్‌లో కూడా పర్యటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# కాంగ్రెస్ పాలన వింతగా ఉంది



**(మొదటి పేజీ తరువాయి)** రేపు మధ్యాహ్నం ఒంటి గంటకు ఎల్కతుర్తిలో బహిరంగ సభకు భూమి పూజ చేయనున్నట్లు ఆయన తెలిపారు.సభకు వచ్చే జనానికి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు చేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. మార్పు కోరుకున్న రైతుల కళ్లల్లో కన్నీళ్లు మిగిలాయని ఆయన అన్నారు. రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని అన్నారు. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# జర్మన్ యువతిపై అత్యాచారం

## పోలీసుల అదుపులో నిందితుడు అస్లాం

హైదరాబాద్, **ఏప్రిల్1(జర్నలిస్ట్ వార్త):** :హైదరాబాద్ నగరంలోని మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జర్మన్ యువతిపై అత్యాచారయత్నం చేసిన అస్లాం అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. మార్చి మొదటి వారంలో హైదరాబాద్ వచ్చి, నగరాన్ని సందర్శిస్తున్న జర్మన్ యువతి, యువకుడు ఇద్దరూ స్నేహితుల వద్ద ఉండి అక్కడి ప్రదేశాలను చూస్తూ తిరుగుతున్నారు. అయితే.. సోమవారం మార్కెట్ చూసేందుకు జర్మన్ యువతి, యువకుడు బయటకు వచ్చారు. మీర్‌పేట్ సమీపంలో జర్మన్ యువతి, యువకుడిని అస్లాం, అతడి స్నేహితులు చూశారు. నగరాన్ని చూపిస్తానని నమ్మించి జర్మన్ యువతి, యువకుడిని కారులో ఎక్కించుకున్నారు. జర్మన్ యువతి, యువకుడిని సెల్ఫ్‌డ్రైవ్ కారులో పలు ప్రాంతాల్లో తిప్పిన అస్లాం... రాత్రి 7.30 గంటల ప్రాంతంలో ఎయిర్‌పోర్టు రోడ్డువైపు కారును మళ్లించాడు. ఈ క్రమంలోనే ఫొటోలు దిగేందుకు కారు నుంచి అస్లాం స్నేహితులు, జర్మన్ యువకుడు దిగారు. కారు యూటర్న్ చేసుకొద్దామని జర్మన్ యువతిని కారులో తీసుకెళ్లిన అస్లాం... కారును నిర్మానుష్య ప్రాంతంలోకి తీసుకెళ్లి యువతిపై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. దీంతో నిందితుడి నుంచి తప్పించుకున్న బాధిత యువతి... తన స్నేహితుడితో కలిసి పహాడీషరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. జర్మన్ యువతి ఫిర్యాదు మేరకు అస్లాంను అదుపులోకి తీసుకున్నారు పోలీసులు.

## సన్నబియ్యం పంపిణీలో

# తేడా రాకుండా చూడాలి

**(మొదటి పేజీ తరువాయి)**

అందుకు తగిన విధంగా స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మంగళవారం కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సమీక్షించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఉగాది రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఇప్పటికే యాభై శాతానికి పైగా సన్నబియ్యం చౌక ధరల దుకాణాలకు వచ్చాయని, మిగిలిన స్టాక్‌ను రెండు రోజుల్లో పంపిణీ చేస్తామని ఆమె తెలిపారు. బియ్యం నాణ్యత, పరిమాణానికి సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని కలెక్టర్లకు సూచించారు.

# ఏప్రిల్ నెలాఖరు నాటికి బిజెపి కొత్త జాతీయ అధ్యక్షుడు

**(మొదటి పేజీ తరువాయి)**



పార్లమెంటు ప్రస్తుత సమావేశాలు ఈ నెల 4వ తేదీతో ముగుసిన వెంటనే అధికార బీజేపీ కొత్త జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకునే ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఇప్పటికే రాష్ట్రాలలో బీజేపీ సంస్థాగత ఎన్నికల కార్యక్రమం మొదలైంది. మార్చి 15 నాటికే ఈ ఎన్నికల ప్రక్రియపూర్తవుతుందని భావించినా, పార్లమెంటు సమావేశాల కారణంగా మరి కాస్త ఆలస్యం అయింది. బీజేపీ జాతీయ అధ్యక్షుడి ఎంపిక దాదాపు పది నెలలుగా పెండింగ్ లో ఉన్న విషయం తెలిసిందే.13 రాష్ట్రాలలో బిజేపీ సంస్థాగత ఎన్నికలు పూర్తయిన వెంటనే కొత్త అధ్యక్షులను ప్రకటిస్తారు. వచ్చే వారం లోనే ఉత్తరప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల బిజేపీ అధ్యక్షుల పేర్లు ప్రకటిస్తారు. మొత్తం 19 రాష్ట్రాల పార్టీ అధ్యక్షుల పేర్లుప్రకటించిన తర్వాత జాతీయ అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియ మొదలవుతుంది. 2019నుంచి బీజేపీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా జేపి నడ్డా ఉన్నారు. 2020 జనవరిలో బీజేపీ జాతీయ అధ్యక్షుడుగా నడ్డా ఏకగ్రీవంగా ఎన్నికై, అమిత్ షా నుంచి బాధ్యతలు చేపట్టారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఆయన పదవీ కాలాన్ని 2024 జూన్ వరకూ పొడిగించారు. నడ్డా కొత్త ప్రభుత్వంలో మంత్రి పదవి చేపట్టిన తర్వాత , కొత్త అధ్యక్షుడి ఎన్నిక అనివార్యం అయింది. కొత్త అధ్యక్ష అభ్యర్థి కి ఆర్ఎస్ఎస్ ఆశీస్సులు తప్పని సరిగా ఉండాల్సి ఉంటుంది.

# నేడు పార్లమెంట్ ముందుకు వక్ఫ్ బిల్లు

**(మొదటి పేజీ తరువాయి)**

ఓ వర్గం ఈ బిల్లును వ్యతిరేకిస్తుండగా కేంద్ర ప్రభుత్వం మాత్రం ఇది ఎవరికి వ్యతిరేకం కాదని, అందరికీ సమన్యాయం చేసేందుకే వక్ఫ్ చట్టంలో మార్పులు తీసుకొస్తున్నామని చెబుతోంది. ఇప్పటికే గత ఏడాది ఈ బిల్లును లోక్‌సభ ముందుకు కేందప్రభుత్వం తీసుకొచ్చింది. దీనిపై సమగ్రంగా చర్చ జరగాలని మిగతా రాజకీయ పార్టీలు కోరడంతో చివరకు జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ఈ బిల్లును లోక్‌సభ నివేదించింది. జేపీసీ వివిధ పార్టీలతో చర్చల అనంతరం

నివేదికను ప్రభుత్వానికి సమర్పించగా ఏప్రియల్ 2వ తేదీన కేంద్రం మరోసారి లోక్‌సభ ముందుకు వక్ఫ్ బిల్లును ఆమోదం కోసం ప్రవేశపెట్టనుంది. ఈ బిల్లును ఆమోదింపచేసుకోవడం ప్రభుత్వానికి సవాలుగా మారింది. ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ చట్టంలో సవరణలను ఆమోదింపజేసుకోవడం కేంద్రంలోని ఎన్డీయే సర్కార్ తీవ్ర కృషి చేస్తోంది. బుధవారం బిల్లు పార్లమెంట్ ముందుకు రాబోతున్న క్రమంలో ప్రభుత్వం దీనిని పాస్ చేయించుకునేందుకు సిద్దంగా ఉంది. కేందప్రభుత్వం 2024లో వక్ఫ్ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టింది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఈ బిల్లను ప్రవేశపెట్టగా ప్రతిపక్షాల తీవ్ర నిరసనల నేపథ్యంలో జేపీసీకి పంపేందుకు ప్రభుత్వం ఓకే చెప్పింది. దీంతో బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ నేతృత్వంలోని జాయింట్ పార్లమెంటరీ కమిటీ ముందుకు ఈ బిల్లును పంపగా.. వివిధ పార్టీలు, మత సంస్థలు, ప్రముఖ వ్యక్తులతో సుదీర్ఘ చర్చల తర్వాత వక్ఫ్ బిల్లు ముసాయిదాను జేపీసీ రూపొందించింది. వక్ఫ్ బిల్లుపై చర్చల సందర్భంగా నిర్వహించిన సమావేశాల్లో ఉద్రిక్తతలు నెలకొన్న సందర్భాలు చూశాం. ఈ పరిస్థితుల్లో వక్ఫ్ బిల్లును పార్లమెంట్ ఆమోదం పొందుతుందా అనే ఉత్కంఠ నెలకొంది. లోక్‌సభలో ప్రస్తుతం ఎన్నికైన సభ్యుల సంఖ్య 543 కాగా వీరిలో స్పీకర్‌ను మినహాయిస్తే ఓటింగ్‌లో పాల్గొనేవారి సంఖ్య 542. వీరిలో బీజేపీ సంఖ్యా బలం 240, మిత్రపక్షాలతో కలిపి ఎన్డీయే ఎంపీల సంఖ్య 294. లోక్‌సభలో ఏదైనా బిల్లు ఆమోదించాలంటే 272 మంది సభ్యుల సాధారణ మెజార్టీ అవసరం కావడంతో లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందడం పెద్ద కష్టమేమీ కాదు. ప్రతిపక్షాల విషయానికొస్తే కాంగ్రెస్‌కు గరిష్టంగా 99 మంది ఎంపీలు ఉండగా ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలతో కలిపి వారి బలం 233. ఎన్డీయే, ఇండియా కూటమిలో భాగస్వామ్యం కాని కొందరు ఎంపీలున్నారు. వీరు ఎవరికి మద్దతు ఇస్తారనేది ఆసక్తికరంగా మారింది. అదే రాజ్యసభలో పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. ప్రస్తుతం ఎగువసభలో సంఖ్యాబలం 236 వీరిలో బీజేపీకి చెందిన రాజ్యసభ సభ్యులు 98 మంది. ఎన్డీయే భాగస్వామ్య పక్షాలతో కలిపితే వీరి సంఖ్య 115. ఆరుగురు నామినేటెడ్ సభ్యులను కలుపుకుంటే ఎన్డీయే బలం 121 అవుతుంది. రాజ్యసభలో ఈ బిల్లును ఆమోదించాలంటే 119 మంది సభ్యులు అవసరం. ఈ పరిస్థితుల్లో సాధారణ మెజార్టీతో పోల్చుకుంటే ఇద్దరు సభ్యుల బలం ఎక్కువగా ఉంది. విపక్షాలకు సంబంధించి కాంగ్రెస్ నుంచి 27మంది రాజ్యసభ సభ్యులు ఉండగా ఇండియా కూటమి నుంచి 85 మంది ఉన్నారు. మరోవైపు వైసీపీ నుంచి ప్రస్తుతం ఏడుగురు రాజ్యసభ సభ్యులు ఉండగా, బీజేడీ నుంచి మరో ఏడుగురు, అన్నాడీఎంకే నుంచి నలుగురు సభ్యులు ఉన్నారు. ఏ కూటమిలో భాగస్వాం÷-మ్య కాని మరో ముగ్గురు సభ్యులు ఉన్నారు. వీరంతా వక్ఫ్ బిల్లుకు అనుకూలంగా ఓటు- వేస్తారా.. వ్యతిరేకంగా ఓటు- వేస్తారా అనేది చూడాల్సి ఉంది. వక్ఫ్ బిల్లుపై చర్చా సమయం, పార్టీలకు సంఖ్యాబలం ఆధారంగా సమయం కేటాయింపుపై చర్చించేందుకు స్పీకర్ బీఏసీ సమావేశానికి పిలుపునివ్వగా విపక్షాలు ఈ సమావేశాన్ని బహిష్కరించాయి. వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తూ సమావేశం నుంచి కాంగ్రెస్ వాకౌట్ చేసింది.

# ప్రజలను హింసించే పాలన

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**

హైదరాబాద్ **ఏప్రిల్1(జర్నలిస్ట్ వార్త):** హైడ్రా, మూసీ పేరు తో ప్రజల ఇండ్లు, హెచ్‌సియులో పక్షుల గూళ్లు.. నో రున్న జనంపైకి బుల్డోజర్, నోరు లేని మూగజీవాల మీదకు బుల్డోజర్ అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పేర్కొన్నారు. మూసీలో, హైడ్రాలో మూటల వేట- ఆఖరికి హెచ్‌సియులోనూ కాసుల వేట అని వి మర్శించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వ్యవహారంలో ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి, సిఎం రేవంత్‌రెడ్డి వ్యవహార శైలిపై కెటిఆర్ ఎక్స్ వేదికగా తీవ్రంగా స్పందించారు. పంటలు ఎండుతున్నాయి నీ ళ్లు లేవంటూ రైతుల గోస,- అర్ధరాత్రి బుల్డోజర్ దెబ్బ లకు వన్యప్రాణాల హాహాకారాలు, చదువులు చెప్పే చోట విధ్వంసం %-% విలువగల భూములపై వికృత క్రీడ అని మండిపడ్డారు. ప్రజలను పాలించే నాయకుడివా భూములు చెరబట్టే రియల్ ఎస్టేట్ బ్రోకర్‌వా..? అంటూ



సిఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు.

అప్పుడు ఫుట్‌బాల్‌తో నీకు ఆటవిడుపు.. ఇప్పుడు మూగజీవాల ప్రాణాలతో, భావిభారత భవిష్యత్ విద్యార్థులతో ఆటలా..? అని అడిగారు. ఇది ప్రజాపాలన కాదు%ౌ%ప్రజలను హింసించే పాలన అని, ఇది అప్రకటిత ఎమర్జెన్సీ అమలులో ఉన్న ఇందిరమ్మ రాజ్యం అని వ్యాఖ్యానించారు. మొదట పర్యావరణ పరిరక్షణ పేరుతో చాలా మంది పేదల ఇండ్లను కూల్చివేశారు, ఆ తర్వాత అభివృద్ధి పేరుతో గిరిజన గ్రామాలను వెంబడించారని.. బంజరు భూములు, బల్లులు కూడా గుడ్లు పెట్టవు అన్నారని పేర్కొన్నారు. ఇప్పుడు మీరు జంతువుల గూళ్ళను వెంటాడి సామూహిక హత్యలు చేస్తారంటూ మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి నడుపుతున్నది ప్రభుత్వమా లేక బుల్డోజర్ కంపెనీనా%ౌ% ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధివా లేక రియల్ ఎస్టేట్ ఏజెంట్‌వా..? అని ప్రశ్నించారు. విధ్వంసం ఒక్కటే సిఎం ఎజెండా అని, ఖజానాకు కాసులు నింపుకోవడమే ఆయన లక్ష్యం అని పేర్కొన్నారు. సెలవు దినాల్లో, అర్ధరాత్రి బుల్డోజర్లు ఎందుకు నడుస్తున్నాయి రేవంత్ రెడ్డి..? అని ముఖ్యమంత్రిని నిలదీశారు. కోర్టులు అంటే సిఎంకు ఎందుకు అంత భయం, హెచ్‌సియు భూముల వెనుక ఆయన దాస్తున్న నిజం ఏమిటి..? అని కెటిఆర్ ప్రశ్నించారు.

# దుష్ప్రచారంతోనే భూవివాదం

**(మొదటి పేజీ తరువాయి)**

మరోవైపు, అడవి అనగల అన్ని అర్హతలు ఆ ప్రాంతానికి ఉన్నాయని, ప్రస్తుతం ఉన్నట్లుగానే ఆ స్థలాన్ని ఉండనివ్వాలని హెచ్‌సీయూ అధికారులు, పర్యావరణవేత్తలు ప్రభుత్వానికి సూచించారు. అయితే, భూమిపై పూర్తి హక్కులు తమకే ఉన్నాయనే విషయాన్ని స్పష్టం చేసిన ప్రభుత్వం.. తమ అభీష్టం మేరకే ముందుకు వెళతామన్న విషయమై ఎలాంటి స్పష్టమైన నిర్ణయం వెలువర్చలేదు. అన్ని అంశాల్ని పరిగణనలోకి తీసుకుని తదుపరి అడుగు వేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత రెండు రోజులుగా ఈ భూమికి సంబంధించి ఆందోళనలు, ప్రతిపక్షాల విమర్శల నేపథ్యంలో ఈ సమావేశం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. సమావేశంలో చర్చించిన అంశాల ఆధారంగా ప్రభుత్వం తదుపరి చర్యలు చేపట్టనుంది.

కంచ గచ్చిబౌలిలోని సర్వే నంబర్ 25లో ఉన్న 400 ఎకరాల భూమి అన్యాక్రాంతం కాకుండా, ప్రభుత్వం న్యాయపరంగా కొట్లాడి సాధించుకున్నదని, ఇది ముమ్మాటికీ ప్రభుత్వ, ప్రజా విజయమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. పదేళ్లపాటు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ ఆ భూమిని పూర్తిగా గాలికొదిలేసిందని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డితో సమీక్ష తర్వాత మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌లతో కలిసి సచివాలయంలో ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించి, భూమికి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. "హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయానికి సంబంధించి ఇంచు భూమిని కూడా మా ప్రభుత్వం గుంజుకోలేదు. కంచ గచ్చిబౌలిలోని సర్వే నంబర్ 25లో ఉన్న 400 ఎకరాలు యూనివర్సిటీకి సంబంధించినది కాదు. ఈ భూమిని ప్రభుత్వం లాక్కుని ప్లాట్లు చేసి, విక్రయించుకుంటోందంటూ ప్రచారం జరుగుతోంది. ఈ భూమి మాదేనని హెచ్‌సీయూ భావిస్తోంది. కానీ, 2004 జనవరి 31న అప్పటి టీడీపీ ప్రభుత్వం ఈ భూమిని బిల్లీరావు ప్రాతినిధ్యం వహించిన ఐఎంజీ ఫ్లోరిడాకు చెందిన ఐఎంజీ భారత్ అనే క్రీడా నిర్వహణ సంస్థకు కేటాయించింది. దానికి బదులుగా గోపనపల్లిలోని సర్వే నంబర్లు 36, 37ల్లోని 397 ఎకరాలను యూనివర్సిటీకి బదలాయించింది. దీనిపై అప్పటి వర్సిటీ రిజిస్ట్రార్, శేరిలింగంపల్లి ఎమ్మార్వో సంతకాలు చేశారు. అయితే, ఐఎంజీ భారత్ అక్కడ ఎలాంటి అభివృద్ధి కార్యకలాపాలను ప్రారంభించకపోవడంతో 2006 నవంబరు 21న అప్పటి వైఎస్ఆర్ ప్రభుత్వం ఆ కేటాయింపును రద్దు చేసింది.

దీనిపై ఐఎంజీ భారత్ హైకోర్టులో సవాల్ చేసింది. ఈ రిట్ పిటిషన్‌పై అప్పటి ముఖ్యమంత్రులు రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్‌కుమార్ రెడ్డి న్యాయస్థానంలో సీనియర్ అడ్వకేట్లను నియమించి ప్రభుత్వ వాదనలు వినిపించేలా చేశారు. కానీ, అస్తిత్వం, ఆత్మగౌరవం కోసం దశాబ్దాలుగా పోరాటం చేసి తెచ్చుకున్న తెలంగాణలో అధికారంలోకి వచ్చిన గత పాలకులు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోని ఈ



భూమిని తిరిగి స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు చేయలేదు. పదేళ్లపాటు అధికారంలో ఉండి కూడా ఆ భూమిని పట్టించుకోకుండా గాలికొదిలేశారు. కోట్లాది రూపాయల విలువైన ఈ భూమి ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉంటే.. దానిని తమ చేతుల్లోకి తెచ్చుకోవచ్చన్న కుట్ర చేశారు. అందుకే న్యాయస్థానంలో కొట్లాడలేదు. కానీ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ విలువైన భూమిని రాష్ట్ర సంపద, ప్రజల ఆస్తిగా భావించి, స్వాధీనం చేసుకోవాలని నిర్ణయించింది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన క్యాబినెట్ సమావేశమై భూమి స్వాధీనానికి న్యాయ పోరాటం చేయాలని యోచించింది. ఆ మేరకు న్యాయవాదులను నియమించి విజయం సాధించింది. ఇది ప్రభుత్వ, ప్రజా విజయం" అని భట్టి విక్రమార్క వివరించారు. విలువైన భూమిని కాపాడినందుకు ప్రభుత్వాన్ని అభినందించాల్సిందిపోయి... ప్రతిపక్షాలు విమర్శించడం విడ్డూరంగా ఉందని తప్పుబట్టారు. లక్షలాదిమంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న తాపత్రయంతో ఈ భూమిని రెవెన్యూ శాఖ నుంచి టీజీఐఐసీకి అప్పగించామని, ఇందులో ఎవరికీ ఎలాంటి వ్యక్తిగత స్వార్థం లేదని స్పష్టం చేశారు. టీజీఐఐసీ తయారు చేసిన డ్రాఫ్ట్ లే అవుట్‌లో ఈ భూమిలోని సహజసిద్ధమైన రాక్ ఫార్మేషన్స్, మష్రూమ్ రాక్‌ను మినహాయించామన్నారు. భూమిని కాపాడి ప్రజలకు ఆస్తిగా ఇవ్వడానికి ప్రజా ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని కొన్ని రాజకీయ పార్టీలు, వాటి మీడియా సంస్థలు సోషల్ మీడియా ద్వారా పెద్ద ఎత్తున చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు అర్థం చేసుకుని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కొంతమంది వ్యక్తుల ప్రయోజనాల కోసం రాష్ట్ర సంపదను తాకట్టు పెట్టబోమని, ప్రజల ఆస్తిని వారి చేతుల్లోకి పోనివ్వబోమని చెప్పారు.

## బీజేపీ, బీఆర్ఎసది ఫెవికాల్ బంధం: పొంగులేటి

కంచ గచ్చిబౌలి భూమిపై నాలుగైదు రోజులుగా అబద్ధాలు ప్రచారం చేస్తున్న బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల ఫెవికాల్ బంధాన్ని ప్రజలు గమనిస్తున్నారని మంత్రి పొంగులేటి మండిపడ్డారు. పదేళ్లపాటు పాలించిన బీఆర్ఎసకు ఈ భూమిని కాపాడాలన్న ఆలోచన రాలేదని విమర్శించారు. భూమిని వారి సంస్థలకు అప్పగించుకునే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఇప్పుడు పర్యావరణం గురించి మాట్లాడుతున్నారని, అప్పట్లో హైరైజ్ భవన నిర్మాణాలకు అనుమతి ఇచ్చినప్పుడు పక్షులు, జంతువుల గురించి ఎందుకు ఆలోచించలేదని ప్రశ్నించారు. జంతువులు చనిపోయినట్లు తప్పుడు వీడియోలు సృష్టిస్తున్నారని, ఇది నీచాతి నీచమైన ప్రచారమని తప్పుబట్టారు. ఇప్పటి వరకు వర్సిటీలో పక్షులు, జంతువులు చనిపోయినట్లు చిన్న ఘటన కూడా చోటు చేసుకోలేదన్నారు. వర్సిటీకి ఎంత భూమి ఉంటే... అంత భూమికి టైటిల్ డీడ్ ఇవ్వాలని తమ ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు.

## వర్సిటీ భూమిలో ఇంచు కూడా తీసుకోలేదు: శ్రీధర్‌బాబు

కంచ గచ్చిబౌలి భూములపై బీఆర్ఎస్, బీజేపీ తమ స్వార్థ రాజకీయాల కోసం అందరినీ తప్పుదోవ పట్టిస్తున్నాయని మంత్రి శ్రీధర్‌బాబు మండిపడ్డారు. రాష్ట్ర ప్రగతిని అడ్డుకునేలా రాజకీయాలు చేయడం మంచిది కాదని హితవు పలికారు. వర్సిటీకి చెందిన ఇంచు భూమిని కూడా ప్రభుత్వం కబ్జా చేయలేదన్నారు. ఇప్పటి వరకు ఒక్క ఎకరంపై కూడా వర్సిటీకి చట్టబద్ధ హక్కులు లేవని, ఈ సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు, సిబ్బంది ఎప్పటి నుంచో కోరుతున్నారని తెలిపారు. కానీ.. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు పట్టించుకోలేదని, ఇప్పుడేమో పని గట్టుకుని తమ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తోందని విమర్శించారు. వారం రోజుల కిందట వర్సిటీ వీసీ, రిజిస్ట్రార్‌తో తాము ప్రత్యేకంగా సమావేశమయ్యామని, వారి విజ్ఞప్తి మేరకు దాదాపు 1500 ఎకరాల యూనివర్సిటీ భూములపై చట్టబద్ధ హక్కులు కల్పించేందుకు చొరవ తీసుకుంటున్నామని వెల్లడించారు.

# గంజాయి నేరస్తులను అరెస్ట్ చేసిన పోలీసులు

- వారి వద్ద లభ్యమైన 32.750 కేజీల ఎండు గంజాయి
- స్వాధీనం చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు
- సుమారు గంజాయి విలువ 16,37,500 అంచనా
- పట్టుబడిన నేరస్తులను రిమాండ్ కు తరలింపు
- గంజాయి రవాణా చేపించిన పోలీసులను

**అభినందించిన ఏసిపి అంబటి నర్సయ్య**



**వర్ధన్నపేట/ఏప్రిల్1(జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట బస్టాండ్ సమీపంలోని ఎస్బిఐ బ్యాంకు ఎదుట గంజాయి తరలిస్తున్న ఇద్దరు నేరస్తులను వర్ధన్నపేట పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం సీఐ శ్రీనివాస్, ఎస్సై రాజు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఏసిపి అంబటి నర్సయ్య మాట్లాడుతూ గంజాయి తరలిస్తూ పట్టుబడిన నేరస్థులు ఇరువురు ఒకే ప్రాంతానికి చెందిన వారని తెలిపారు. ఒడిస్సా రాష్ట్రం, గంజాం జిల్లా జ్యోతి నగర్ ప్రాంతానికి చెందిన నేరస్తులుగా గుర్తించడం జరిగిందన్నారు. (ఏ1) శ్యాం సన్ దళ బెహరా(33)సం:రాలు, ఏ2 మార్తో రహేతో (40)సం:రాలు, అను ఇద్దరూ వారికి తెలిసిన గంజాయి వ్యాపారం చేస్తున్న సయోని ఆమె ద్వారా గంజాయి రవాణా చేయుటకు ఒప్పందం చేసుకున్నారు. ఆమె ఇచ్చిన గంజాయిని తీసుకొని ఒడిస్సా రాష్ట్రంలోని చత్రపూర్ వద్ద తేదీ 28/03/2025 రోజున రాత్రి 8:00 గంటలకు పూరి టు తిరుపతి వెళ్ళు రైలు ఎక్కి, తేదీ 29.03.2025 రోజున మధ్యాహ్నం 2 గంటల సమయానికి విజయవాడ వద్ద ట్రైన్ దిగారు. తిరిగి సాయంత్రం 4:00 గంటలకు విజయవాడ నుండి అహ్మదాబాద్ వెళ్ళు నవజీవన్ ఎక్స్ ప్రెస్ ఎక్కి సూరత్ వెళుతున్నారు. సుమారు రాత్రి 8:00 గంటలకు వరంగల్ రైల్వే స్టేషన్ చేరుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు రైలు బోగీలు చెక్ చేస్తున్నారు. ఆ సంగతి గమనించిన నేరస్తులు ఇరువురు వారివద్ద గల గంజాయి ఉన్న బ్యాగులను తీసుకుని ట్రైన్ దిగి వెనుక ద్వారం గుండా బయటకు వెళ్లారు. పక్కనే ఉన్న బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో ఆరోజు రాత్రి ఉండిపోయారు. మరుసటి రోజు అనగా 30.03.2025 రోజున ఉదయం 10:00 గంటలకు అలా సూరత్ వెళ్ళుటకు వరంగల్ రైల్వే స్టేషన్ కి వెళ్లగా మళ్లీ అక్కడ పోలీసులు కనిపించారు. దీంతో నేరస్తులు ఇరువురు మరల తిరిగి బస్టాండ్ కి బయలుదేరారు. మరో రోజు అక్కడే ఉండిపోయారు. తేదీ 31.03.205 రోజున ఒక ఆటో ఎక్కి దూరంగా వెళ్లి, ఎవరూ లేని ప్రదేశంలో ఆటో దిగారు. రోజు మొత్తం అక్కడే ఉండి తేదీ 1.4.2025 రోజున తిరిగి సూరత్ వెళ్ళుటకు వరంగల్ రైల్వే స్టేషన్ దారి కొరకు మెయిన్ రోడ్డుకి వచ్చారు. ప్రయాణం చేయడానికి దగ్గరలో వర్ధన్నపేట బస్టాండ్ ఉందన్న సమాచారం కనుక్కున్నారు. బస్సు కోసం ఎస్బిఐ బ్యాంకు ముందు ఎదురు చూస్తుండగా పోలీసులు వెళ్లి వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద 32.750 కేజీల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు 16,37,500 రూపాయలు ఉంటుందని ఏసిపి తెలిపారు. అరెస్టు చేసిన ఇరువురు నేరస్తులను రిమాండ్ తరలించినట్లు పేర్కొన్నారు. నమ్మదగిన సమాచారం మేరకు గంజాయి నేరస్తులను అరెస్టు చేసిన తమ పోలీస్ సిబ్బందిని వారు అభినందించారు.

# కెసిఆర్ బాటలోనే రేవంత్ రెడ్డి ప్రయాణం

- హెచ్ సి యు విద్యార్థులపై కాంగ్రెస్ ప్రభుత్వ దాడిని ఖండించండి
- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ వరంగల్ ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యులు రాచర్ల బాలరాజు

**పర్వతగిరి/ఏప్రిల్1(జర్నలిస్ట్ వార్త):** ప్రజల చేత ఎన్నుకోబడి ప్రజా అనుకూల విధానాలు అమలు చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం గత బిఆర్ఎస్ ప్రభుత్వ విధానాలనే ఎంచుకుందని మంగళవారం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ వరంగల్ ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యులు రాచర్ల బాలరాజు ఆరోపించారు. గత రెండు రోజుల క్రితం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై పోలీసులు జరిపిన అమానుష దాడిని ఆయన తీవ్రంగా ఖండిస్తున్నారు. భూముల రక్షణ కోసం విద్యార్థులు ఉద్యమిస్తుంటే వారిపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నదని ఆయన మండిపడ్డారు. రాష్ట్రాన్ని10 సంవత్సరాలు నైజాం నిరంకుశ నవాబుగా పాలించిన కేసీఆర్ ప్రభుత్వం వరంగల్ కరీంనగర్ ఖమ్మం జిల్లాలో రైతులు తమ భూములను కాపాడుకోవడానికి ఆందోళన చేస్తే చిత్రహింసలు, అక్రమ కేసులు పెట్టి, జైలుకు పంపిన సందర్భంలో నాడు కాంగ్రెస్ నాయకులు ఖండించారు. రైతుల పోరాటానికి మద్దతు తెలిపారు. నేడు రేవంత్ రెడ్డి



ప్రభుత్వం లగచర్ల రైతులు, హెచ్ సి యు విద్యార్థులపై నిర్బంధాన్ని, అణచివేతను ప్రయోగించడం అంటే కేసీఆర్ బాటలోనే రేవంత్ రెడ్డి ప్రయాణిస్తున్నారని అర్థమవుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంతో పోల్చుకుంటే నేడు కేవలం పార్టీ మాత్రమే మారింది తప్ప, పరిపాలన విధానం ఏమాత్రం మారినట్లు అనిపించడం లేదన్నారు. ఆనాడు రైతుల పక్షాన మద్దతు తెలిపిన అదే కాంగ్రెస్ పార్టీ నేతలకు నేడు కనికరం లేకుండా పోవడానికి కారణమేంటని ప్రశ్నిస్తున్నారు. రైతుల పక్షాన నిలబడిన పాపానికి విద్యార్థులపై ప్రతాపం చూపెట్టడం నాయకత్వ లక్షణం కాదన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల పోరాటానికి ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు అండగా నిలుస్తారని గమనించిన రాష్ట్ర ప్రభుత్వం ముందుగానే అక్కడ నిషేధపు ఆంక్షలు అమలు చేసిందన్నారు. హెచ్ సి యు కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉండే యూనివర్సిటీ కావున ఇప్పటికైనా గవర్నర్ దృష్టి సారించి భూములను రక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థులపై జరిగిన దాడిని ప్రజాస్వామిక వాదులు, మేధావులు ఖండించాలని ఆయన కోరారు.

# సన్నబియ్యం పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్









**వర్ధన్నపేట/ఏప్రిల్1(జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన సన్నం బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. అనంతరం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేద ఇంటికి సన్నబియ్యం చేరాలన్నదే ప్రభుత్వ సంకల్పం అన్నారు. సన్న బియ్యం పంపిణీతో చారిత్రాత్మక పథకానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. సన్నబియ్యం పథకం రాష్ట్రంలోని 3 కోట్ల 10 లక్షల మందికి 6 కిలోల చొప్పున అందిస్తూ, ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చయినా ప్రభుత్వం భరిస్తుందన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 2,70,148 మంది ప్రజలకు ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తున్నట్టు ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. ఏ ప్రభుత్వాలున్నా ఈ సన్న బియ్యం పథకాన్ని రద్దు చేయలేరు. ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం. పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోవాలన్న సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. ప్రారంభించిన పథకాన్ని పౌర సరఫరాల శాఖ ద్వారా పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందన్నారు. దేశంలోనే అత్యధికంగా వడ్లను పండించిన రాష్ట్రంగా తెలంగాణ చరిత్రలో నిలిచింది. ఈసారి యాసంగిలో కూడా అత్యధికంగా దిగుబడి వచ్చే పరిస్థితి ఉంది. రైతుల శ్రమ ఎక్కడికీ పోదన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల్లో 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల మేరకు రుణమాఫీ చేశామన్నారు. మొదట్లోనే 7,625 కోట్ల మేరకు రైతు భరోసా చెల్లించామని అన్నారు. రైతు భరోసా 10 వేల నుంచి 12 వేలకు పెంచిన ప్రజా ప్రభుత్వమని కొనియాడారు. రైతులు పండించిన ప్రతి చివరి గింజా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. సన్నవడ్లు పండిస్తే 500 బోనస్ ఇస్తామని రైతులకు ప్రోత్సాహకాలు అందిస్తున్న ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ సందర్శించిన ఈస్ట్ జోన్ డిసిపి





**పర్వతగిరి/ఏప్రిల్1(జర్నలిస్ట్ వార్త):** ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ ఐపీఎస్ మంగళవారం పర్వతగిరి పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతిరోజు సాయంత్రం సమయానికి గ్రామాలలో క్రమం తప్పకుండా పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. పర్వతగిరి మండల పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని చెప్పారు. రాత్రి వేళలో రౌడీషీటర్ల ప్రవర్తనపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలపై ఆరా తీశారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి నేరుగా తీసుకురావాలని తెలిపారు. వారి వెంట పర్వతగిరి సిఐ రాజగోపాల్, ఎస్సై ప్రవీణ్ కుమార్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# నందికి శునక వందనం

## భక్తితో ప్రణమిల్లిన వైనం

**పర్వతగిరి/ఏప్రిల్1(జర్నలిస్ట్ వార్త):** మనుషులకే కాదు మూగజీవాలకు సైతం భక్తి ఉంటుందని నిరూపించిందో శునకం. వాటికి మనుషుల వలె మనసు ఉంటుందని, వాటికి ఆలోచనా విధానం ఉంటుందని ఈ విషయం ద్వారా స్పష్టమవుతుంది. వివరాల్లోకి వెళితే పర్వతగిరి మండల కేంద్రంలోని పర్వతాల శివాలయానికి ఒక భక్తుడు ఉగాది పర్వదినం సందర్భంగా దర్శనానికి వెళ్ళారు. అతడి వెంట తన పెంపుడు కుక్క(శునకం)ను కూడబెట్టుకుని వెళ్ళారు. ఈ క్రమంలో శివుని ముందు కొలువుదీరిన నంది విగ్రహాన్ని చూడగానే శునకం భక్తితో ప్రణమిల్లింది. సాష్టాంగపడి నమస్కరించింది. ఈ దృశ్యాన్ని చూసిన పలువురు భక్తులు ఆశ్చర్యపోయారు. శునకాలు విశ్వాసానికి మారు పేర్లని, భక్తికి సైతం వెనకడుగు వేయవని ఆలయ సమీపంలో భక్తులు చర్చించుకున్నారు.



# సన్నబియ్యం పంపిణీ చరిత్రాత్మకం



**పర్వతగిరి/ఏప్రిల్1(జర్నలిస్ట్ వార్త):** పేదలకు సన్నబియ్యం పంపిణీ చేయడం చరిత్రాత్మక నిర్ణయమని ఏఎంసీ చైర్మన్ నరకుడు వెంకటయ్య అన్నారు. మంగళవారం పర్వతగిరి మండలం సోమారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్నేళ్లుగా రాష్ట్రాన్ని పాలించిన ప్రభుత్వాలు ఈ దిశగా ఆలోచన చేయలేదన్నారు. ప్రజల కష్టాలు తెలిసిన సీఎం రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించడం చరిత్ర అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ టి. వెంకటస్వామి, ఆర్ఐ కస్నా, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, చౌదా రాఘవులు, డీలర్ గడ్డం బాబు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షుడిగా మూడోసారి ఏకగ్రీవ ఎన్నిక

## -అధ్యక్షుడిగా రాసమల్ల సతీష్

**చెన్నారావుపేట /ఏప్రిల్1(జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రంలోని చెన్నారావుపేట విశ్వబ్రాహ్మణ సంఘం అమావాస్య ఉగాది పర్వదినాన అధ్యక్షుని ఎన్నుకోవడం ఆనవాయితీ ఈ ఎన్నికలలో మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన రాసమల్ల సతీష్ ఈ సందర్భంగా ఎన్నికకు సహకరించిన సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు. అధ్యక్షుడిగా రాసమల్ల సతీష్, ఉపాధ్యక్షుడిగా వజ్జంతి రంజిత్, ప్రధాన కార్యదర్శి మడుప రాజు, సహాయ కార్యదర్శిగా వజ్జంతి రమేష్, లను ఏకగ్రీవంగా ఏనుకున్నారు. ఈ ఎన్నికలు మండల అధ్యక్షుడు సలేంద్ర రుద్రమచారి ఆధ్వర్యంలో జరిగాయి.



# బొగ్గు ఉత్పత్తిలో రికార్డుసృష్టించింది సత్తుపల్లి

**-చైర్మన్ ఎం డీ బలరాం**




సత్తుపల్లి/ఏప్రిల్1(జర్నలిస్ట్ వార్త): యావత్ సింగరేణి గనుల్లో సింహ భాగం కొత్తగూడెం ఏరియాలో బొగ్గు ఉత్పత్తిలో రికార్డుసృష్టించిన ఘనత సత్తుపల్లి దే అని సంస్థ చైర్మన్ ఎం డీ బలరాం అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది బొగ్గు ఉత్పత్తిలో 144 లక్షల టన్నుల సాధించి రికార్డు సృష్టించిందని, రవాణాలో రైలుతోపాటు లారీల భాగస్వామ్యం ఉందని సత్తుపల్లిలో కార్యక్రమంలో అన్నారు. సంస్థ అభివృద్ధిలో ఉద్యోగుల సహకారం మరువలేనిది అని, యువతకు ఉపాధి కల్పించే దిశగా స్కిల్ డెవలప్మెంట్ లో శిక్షణ ఇస్తున్నామన్నారు. సింగరేణి బొగ్గు గనులను త్వరలో అస్ట్రేలియా తో పాటు ఇతర దేశాల లో ప్రారంభిస్తున్నట్లు సంస్థ చైర్మన్, ఎండి బలరాం అన్నారు. రాత్రి జెవిఆర్ ఓసి లో ఆయన మాట్లాడుతూ.. అన్ని ఏరియా లలో కంటే సత్తుపల్లిలో బొగ్గును అత్యధికంగా ఉత్పత్తి, రవాణా చేశామని, ఇందుకు సహకరించిన ఉద్యోగులు, కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 144.18లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి ,3618రేకుల రవాణా తో రికార్డు నెలకొల్పామన్నారు.

# గోపిశెట్టి సుస్మితకు అసిస్టెంట్ కలెక్టర్ ఉద్యోగం రావటం సంతోషకరం

**-శాలువాతో సత్కరించినపాస్టర్ ఇజ్రాయిల్**




**తల్లాడ/ఏప్రిల్1(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ పట్టణానికి చెందిన గోపిశెట్టి సుస్మితకుగ్రూప్ వన్ ఉద్యోగం, అసిస్టెంట్ కలెక్టర్ రావడంతో సంతోషకరమని పాస్టర్ ఇశ్రాయేలు అన్నారు. మంగళవారం సుస్మితాను ఆమె తల్లిదండ్రులు గోపిశెట్టి వెంకటేశ్వరావు, తో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కఠోర శ్రమతో చిన్ననాటి నుండి కష్టపడి ఈ స్థాయికి రావడం అభినందనీయం అన్నారు. అనంతరం స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో , దగ్గుల నాగిరెడ్డి, పులి ఎంకన్న నరసయ్య ,కోసూరు వెంకటేశ్వరావు, రేగల శ్రీనివాసరావు, నరపోగు ప్రసాద్ బాబు, తదితరులు ఉన్నారు.

## గ్రూపు1 ఉద్యోగం సాధించిన రాహుల్ సుస్మితాలను సన్మానించిన బీజేపీ మండల అధ్యక్షులు చల్లా నాగులు



**తల్లాడ/ఏప్రిల్1(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రూపు 1 ఫలితాల్లో ఉద్యోగాలు సాధించిన తల్లాడకు చెందిన వారిని తల్లాడ మండల బీజేపీ అధ్యక్షులు చల్లా నాగులు ఆధ్వర్యంలో మంగళవారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా గోపిశెట్టి సుస్మిత, చింతా రాహుల్ ను ఆయన శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా చల్లా నాగులు మాట్లాడుతూ కృషి, పట్టుదల, కఠోరశ్రమ ఉంటే ఏదైనా సాధించవచ్చునని తెలిపారు. ప్రతి ఒక్కరూ వీరిని స్ఫూర్తిగా తీసుకొని యువత ఉద్యోగాల్లో కష్టపడి చదవాలని సూచించారు. తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు, ప్రఖ్యాతలు తీసుకొచ్చిన వారిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బాలాజీ నాయక్, రాయల రమేష్, ఉద్దగిరి రామారావు, గొల్లమందల నరేష్, చౌడ నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు దగ్గుల నాగిరెడ్డి, తుమ్మలపల్లి రమేష్, షేక్. యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం కార్యక్రమం ప్రారంభించిన గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎటుకూరి జయరాజ్




**చెన్నారావుపేట/ఏప్రిల్1(జర్నలిస్ట్ వార్త):** చెన్నారావుపేట మండలం తిమ్మరాయన్ పాడు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతీష్టాత్మకంగా చేపట్టిన (రేషన్ బియ్యం) సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎటుకూరి జయరాజ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగోతు రాయన్న, చిన్న గోగయ్య, ఏటుకూరి దేవదానయ్య, దాసరి ఇన్నయ్య చౌరి, ఎండి నిజాం, రషీద్, మంద విజయ్, బోడ సేవియా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




**ఈసారైనా దొంతి కి మంత్రి పదవి వరించెనా ..**

# త్యాగాలకు ఫలితం దక్కెనా..?

**-పార్టీలకు అతీతంగా నియోజకవర్గ ప్రజల ఎదురు చూపు..!**

**- ఇష్టం దైవాలకు మోకరిల్లుతున్న కార్యకర్తలు..! -ఢిల్లీ లో దొంతి ప్రయత్నం...!**




**చెన్నారావుపేట/ఏప్రిల్1(జర్నలిస్ట్ వార్త):** చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామంలో జన్మించి, గ్రామ సర్పంచ్ గా అదే రాజకీయాల్లో అరంగేట్రం చేసినాడు. మాస్ ఫాలోయింగ్ తో వేలాది మంది కార్యకర్తల బలగం కలిగిన నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవి రెడ్డికి ఈసారైనా మంత్రి పదవి దక్కుతుందని నియోజకవర్గం ప్రజలు వేయికళ్ళతో ఎదురుచూస్తున్నారు. కొందరు కార్యకర్తలు మాత్రం ముందుకెళ్లి దేవుళ్ళ గుళ్ళలో మోకాళ్ళ దండాలు పెడుతూ పూజలు నిర్వహిస్తూ మా నాయకుడికి మంత్రి పదవి దక్కేలా చూడు తండ్రి అని వేడుకుంటున్నారు. దొంతి మాత్రం ఈసారి తగ్గేది లేదన్నట్టు కాంగ్రెస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గంలో నిలదొక్కుకునేలా తాను చేసిన కృషిని,నిజాయితీని చెప్పుకుంటూ సీఎం రేవంత్ రెడ్డికి తెలియకుండానే ఢిల్లీ చేరుకొని కాంగ్రెస్ పార్టీలో తనకున్న అండతో పైరవీలు సాగిస్తున్నాడని నియోజకవర్గం ప్రజలు గుసగుసలాడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఖర్గే , తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి నట్రాజన్ తో పాటు కొంతమంది ముఖ్య నాయకులను కలిసే పనిలో అది నేత ఉండగా. పార్టీ ముఖ్య నాయకులు మాత్రం మాధవరెడ్డి త్యాగాల గురించి కాంగ్రెస్ పార్టీకి తన గతంలో చేసినటువంటి త్యాగం పొత్తులో భాగంగా నర్సంపేట నియోజకవర్గం అప్పుడు (టిఆర్ఎస్) పార్టీ ఇప్పుడు బి ర్ స్ కాంగ్రెస్ పార్టీ పొత్తులో భాగంగా ఆరోజు టికెట్ బి ఆర్ఎస్ పార్టీ లక్ష్మారెడ్డికి వరించగా కాంగ్రెస్ పార్టీలో సీనియర్ అయినప్పటికీ పార్టీ మాటకు కట్టుబడి అధిక మెజార్టీతో గెలిపించిన విషయాన్ని. మరో ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించకపోవడంతో ఇండిపెండెంట్ గా పోటీ చేసి ఆటో గుర్తుపై గెలిచినప్పటికీ బి ఆర్ఎస్ అధికారంలో ఉన్న పార్టీకి కట్టుబడి కాంగ్రెస్ పార్టీలో కొనసాగాడె గాని పార్టీ మారలేదని,ఇలాంటి వ్యక్తికి మంత్రి పదవి ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ కి మంచిది కాదని ఈసారైనా దొంతికి ఎలాగైనా మంత్రి పదవి కట్టబెట్టాలని కోరుకుంటున్నారు. కార్యకర్తల మనోగతం ఇలా ఉంటే నియోజకవర్గం ప్రజలు కూడా పార్టీలకతీతంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి కాంగ్రెస్ అధిష్టానం మంత్రి పదవి తప్పకుండా ఇస్తుందని ఆశగా ఎదురుచూస్తున్నారు.





# దేవాలయ శిల్పా కళాకారులకు పెట్టిది పేరు

# ముగ్గు వెంకటా పురం

**- ముగ్గు వెంకటాపురం గ్రామ పంచాయతీలో చైతన్య నగర్ లో ఎక్కవ శాతం దేవాలయ శిల్ప కళాకారులే.**

**-దేవాలయం శిల్పా కళాకారులని ప్రభుత్వం సబ్సిడీ రుణాలు అందించాలి**

**-దేవాలయంశిల్పిలు కల్లెపల్లి భాస్కర్ రావు, మల్లాది కృష్ణ**

**కల్లూరు,ఏప్రిల్1(జర్నలిస్ట్ వార్త):** కల్లూరు మండలం ముగ్గు వెంకటా పురం గ్రామం పంచాయితీ లో చైతన్య నగర్ అంటేనే దేవలయాల నిర్మాణానికి,దేవుళ్ళు విగ్రహల తయారీకి పెట్టింది పెరుగా అభివృద్ధి చెందింది ఖమ్మం జిల్లా లో మంచి పేరు ఉన్న గ్రామం
ఇక్కడ ప్రతి పదిమందిలో ఎనిమిది మంది యూవత దేవాలయం శిల్పులు గానే రాణిస్తున్నరు.ఎంతటి కఠినమైన హిందువులు దేవుళ్ళు, క్రిస్టియన్, మానవుడు విగ్రహల తయారీలో మంచి నైపుణ్యం గల శిల్ప కళాకారులూ ఉండటం విశేషం.
తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము లలో ఎక్కడైనా దేవాలయాలు నిర్మించదలిసి వస్తే ఎక్కువ ముగ్గు వెంకటా పురం చైతన్య నగర్ వాళ్లే ఎక్కువ గా నిర్మాణం చేస్తున్న విగ్రహలు, దేవాలయాలు ఉండటం విశేషం .ఈ కార్యక్రమం లో దేవాలయం శిల్పి కళ్లేపల్లి రమేష్, ఎక్కిరాల కృష్ణ,రాయల వెంకటేశ్వర్లు, రాయల వెంకటేశ్వర్లు (కండాక్టర్),మల్లాది నాగరాజు,మంచాల నాగరాజు, చిల్లముంత నాగేశ్వరావులు పాల్గొన్నారు.



**కల్లెపల్లి భాస్కర్ రావు -దేవాలయంశిల్పి.**



ప్రభుత్వం వారు స్పందించి మా కళా నైపుణ్యంలకి ప్రత్యేక మైన గుర్తింపు కోసం మాకు శిల్పశాలలు ఏర్పాటు చేసుకోవడానికి లోన్ లు మంజూరు చేస్తే మా లాంటి శిల్ప కళాకారులకి మంచి ప్రోత్సహించిన వారు అవుతారు అని ప్రభుత్వం వారిని కోరూతున్నారు.

**మల్లాది కృష్ణ -దేవాలయం శిల్పి.**



దేవాలయం శిల్ప కళాకారులకి గవర్నమెంట్ ద్వారా సబ్సిడీ రుణాలు ఇవ్వాలి అలాగే, వారికీ హెల్త్ కార్డులు,ప్రమాదం బీమా లు ఏర్పాటు చెయ్యాలి.



# వాట్సాప్ లో బూతు పురాణం

**- మద్యం మత్తులో జరిగిన సంఘటన - ఓ వ్యక్తి ఇతర కుటుంబ సభ్యులపై దూషణ**

**- ఆ బూతు పురాణం రికార్డు చేసిన ఇరువురు వ్యక్తులు - వాట్సాప్ లో ఫార్వర్డ్ చేయగా మండలంలో హల్చల్**

**- జరిగిన ఘటనలో మండిపడుతున్న బాధిత కుటుంబాలు - పర్వతగిరి మండలంలో హాట్ టాపిక్ గా మారిన రికార్డుల మోత**

పర్వతగిరి/ఏప్రిల్1(జర్నలిస్ట్ వార్త): ముగ్గురు వ్యక్తులు సరదాగా మద్యం సేవించడానికి మంగళవారం సిట్టింగ్ చేశారు. ఈ క్రమంలో మద్యం సేవిస్తున్న ముగ్గురు వ్యక్తులలో ఓ వ్యక్తి పూర్తిగా మద్యం మత్తులో మునిగిపోయాడు. మత్తులో ఉన్న ఆ వ్యక్తి గ్రామంలోని పలు కుటుంబాల పట్ల అసభ్యకరంగా దూషించి మాట్లాడారు. ఈ సందర్భాన్ని తనతో పాటు మద్యం సేవిస్తున్న మరో ఇద్దరు వ్యక్తులు ఆయన మాట్లాడి మాటలను తమ ఫోన్ల ద్వారా సరదాగా రికార్డు చేశారు. అంతటితో ఆగకుండా గ్రామంలోని వాట్సప్ గ్రూపులలో రికార్డు చేసిన దూషణ ఫార్వర్డ్ చేశారు. ప్రస్తుతం రికార్డుల మోత గ్రామంలో హల్చల్ సృష్టిస్తున్నాయి. మద్యం మత్తులో ఉన్న వ్యక్తి గ్రామంలో సుమారు 20



కుటుంబాల వారిని అసభ్య పదజాలంతో దూషించారు. పోలీస్ స్టేషన్ లో వారిపై కేసులు పెట్టి వారికి సరైన బుద్ధి చెప్పాలని గ్రామ పెద్దలు మాట్లాడారు. ఇంతలోనే రికార్డింగ్స్ చేసిన ఇరువురు వ్యక్తుల్లో ఒక వ్యక్తి స్థానికంగా కనిపించడం లేదని సమాచారం. గ్రామంలో ఏ నోట విన్నా, నలుగురు ఒకే చోట కూడినా రికార్డు పురాణమే చర్చించుకుంటున్నారు. పలువురి కుటుంబాలపై దూషణలు చేసిన వ్యక్తి గతంలోనూ పలు విషయాల్లో తల దూర్చి ఇబ్బందులకు గురయ్యారు. అయినా అతని తీరు మార్చుకోకపోగా ప్రతి విషయంలో తల దురుస్తున్నారని, గ్రామస్తులు మండిపడుతున్నారు. కుటుంబాలను దూషించిన విషయాన్ని అంత తేలిగ్గా వదలకూడదని పలువురు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

# ప్రజా ప్రభుత్వంలో పేద కుటుంబాలందరికీ సన్నబియ్యం

**ఘనపూర్/ఏప్రిల్1(జర్నలిస్ట్ వార్త):** ప్రజా ప్రభుత్వంలో పేద కుటుంబాలందరికీ సన్నబియ్యం అందిస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతెలిపారు. మంగళవారం భూపాలపల్లి నియోజకవర్గం భూపాలపల్లి రూరల్ మోరంచపల్లి గ్రామంలో ,ఘనపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై, ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం ప్రతీ నిరుపేద కుటుంబానికి సన్నబియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. రేషన్ కార్డులోని ఒక్కో కుటుంబ సభ్యునికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం ను అందించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ సంవత్సరంన్నర కాలంలో



సీఎం రేవంత్ రెడ్డి చేసి చూపెట్టారని అన్నారు. గతంలో రేషన్ బియ్యం పంపిణీ మాఫియాలు ఉండేవని ఇప్పుడు వాటిని శాశ్వతంగా నిర్మూలించామని తెలిపారు.శ్రీమంతుల ఇళ్లలో తిన్నట్లే పేద ప్రజలు కూడా ప్రతిరోజూ సన్నబియ్యం తినేలా చేయాలనే సంకల్పంతోనే రాష్ట్రంలోని మూడు కోట్ల మంది ప్రజలకు ఉచితంగా సన్నబియ్యం అందించే పథకాన్ని ప్రారంభించామని చెప్పారు.అనంతరం



ఘనపూర్ మండలంలోని సిఎం రిలీఫ్ ఫండ్ 26 మంది లబ్దిదారులకు రూ.8,36,000/చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు.ఆసుపత్రిలో వైద్యము చేయించుకొని డబ్బు లేక అవస్థలు పడుతున్న నిరుపేద కుటుంబాలను ఆదుకోవడానికి కాంగ్రెస ప్రభుత్వం సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎప్పటికప్పుడు ప్రజలకు అందజేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమములో మండల కాంగ్రెస్ నేతలు, అధికారులు ఉన్నారు.

# సొమ్ము కేంద్రానిది -సోకు రాష్ట్రానిది



రాయపర్తి/ఏప్రిల్1(జర్నలిస్ట్ వార్త):రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే ప్రకటించిన సన్న బియ్యం పథకం పూర్తిగా కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో కొనసాగుతోందని,ధేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం కరోనా కాలం నుంచి పేదలందరికీ ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తుందని దీని కోసం ఏడాదికి పదివేల కోట్లు ఖర్చు చేస్తుంటే సొమ్ము ఒకడిది సోకు ఇంకొకరిది అన్నట్లు సీఎం రేవంత్ సర్కారు వ్యవహరిస్తోందని బీజేపీ మండల అధ్యక్షుడు నూనె అనిల్ యాదవ్ ద్వజమెత్తారు.మంగళవారం మండల కేంద్ర%శీ%లో బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కారు సొంత డబ్బా కొట్టుకుంటూ ప్రజలను ఏమార్చే ప్రయత్నం చేస్తోందని అన్నారు.కరోనా విపత్తు వేళా పేద ప్రజలు ఆకలితో అలమటించకూడదనే సంకల్పంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ధేశ వ్యాప్తంగా ఉచితంగా బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టారని అది నేటికీ కొనసాగుతూనే ఉందని తెలిపారు.రేషన్ షాపులలో వెంటనే ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈసమావేశంలో బీజేపీ జిల్లా ప్రచార కార్యదర్శి వడ్లకొండ రవి, జిల్లా నాయకులు గడ్డం నరేందర్, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎనగందుల శ్రావణ్, యువ మోర్చా ప్రధాన కార్యదర్శి రాపాక ప్రశాంత్, యువ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్, యువ మోర్చా మండల అధ్యక్షులు మంచాల సుమన్, మండల నాయకులు మందపురి రాజు, బండారి దినేష్, సోడియ సురేష్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# బెట్టింగ్ యాప్ ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే

**భూపాలపల్లి/ఏప్రిల్1(జర్నలిస్ట్ వార్త):** యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, నిషేధిత ప్లే కార్డ్స్, గేమింగ్ యాప్‌లకు, ఐపీల్ బెట్టింగ్ లకు దూరంగా ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ఐపీస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్కువ సమయంలో సులభంగా ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత, ప్రజలు విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్ లకు బానిసలుగా మారి, అప్పులపాలపై ప్రాణాలకు మీదకు తెచ్చుకుంటున్నారని, అన్నారు. ఆన్లైన్ బెట్టింగ్, ప్లే కార్డ్, గేమ్స్ కట్టడికి జిల్లా పోలీస్ శాఖ ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఐపీల్



క్రికెట్ బెట్టింగ్స్ వల్ల యువత ఆర్థికంగా దెబ్బతిని చివరికి సూసైడ్ చేసుకొని ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని, బెట్టింగ్ లకు యువత దూరంగా ఉండాలని తెలిపారు. ఐపీల్ బెట్టింగ్ నిర్వహించే వారిపై పోలీస్ నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అని ఎస్పీ గారు పేర్కొన్నారు. అలాగే ఇంట్లో తల్లిదండ్రులు తమ పిల్లల పై ప్రవర్తన పై నిఘా పెట్టాలని, ప్రతి రోజూ పిల్లలు వారు చేస్తున్న పనుల గురించి ఆరా తీయాలని తెలిపారు. క్రికెట్ బెట్టింగ్, ప్లేయింగ్ కార్డ్స్, బెట్టింగ్ యాప్స్, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ కిరణ్ ఖరే గారు హెచ్చరించారు.ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ ల నిర్వహకుల మార్గదర్శకంలోనే బెట్టింగ్ లు ఆపరేట్ చేయబడతాయని, బెట్టింగ్ యాప్ లలో డబ్బులు పెట్టుబడిగా పెట్టి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దనీ, ఎస్పీ గారు సూచించారు. బెట్టింగ్ యాప్ ల డౌన్ లోడ్ ద్వారా ప్రజల వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరాలు, సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్ళే అవకాశం ఉన్నందని పేర్కొన్నారు.జిల్లా ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండి, బెట్టింగ్ సంబంధిత సమాచారాన్ని పోలీసులకు అందజేయాలని, ఇన్ఫర్మేషన్ అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

# లెక్కలు తీస్తే బొక్కలు విరుగుతాయ్

### హెచ్‌సీయూ భూములపై రామేశ్వరరావు కన్ను

### హెచ్‌సీయూ భూములపై ఆనాడు కిషన్‌రెడ్డి ఎందుకు మాట్లాడలేదు

### ఘాటుగా స్పందించిన టీపీసీసీ మహేశ్‌కుమార్‌గౌడ్



హైదరాబాద్, ఏప్రిల్1(జర్నలిస్ట్ వార్త): హెచ్‌సీయూ భూముల వ్యవహారంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. అన్ని యూనివర్సిటీల భూములపై సర్వే వేయించి కాపాడాలని ముఖ్యమంత్రికి రిక్వెస్ట్ చేస్తానన్నారు. లెక్కలు తీస్తే బొక్కలు విరుగుతాయన్నారు. హెచ్‌సీయూ కోసం ఇందిరా గాంధీ 2500 ఎకరాలు ఇచ్చారని తెలిపారు. కేటీఆర్, కిషన్ రెడ్డి చేతిలో చెయ్యేసి చెప్పు బావ అనే లాగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రామేశ్వర రావు కన్ను హెచ్‌సీయూ భూములపై పడిందన్నారు. కోర్టులో ఉన్న కారణంగా భూములను కొల్లగొట్టలేకపోయారని తెలిపారు. హెచ్‌సీయూ అన్యాక్రాంత భూముల్లో మై హెూం విహంగ భవనం వెలిసిందంటూ వ్యాఖ్యలు చేశారు. హెచ్‌సీయూ భూముల్లో మైహెూం భవనాలు కట్టారని... అప్పుడు బీజేపీ ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో అక్కడ రోడ్లు వేశారని చెప్పుకొచ్చారు. మాజీ సీఎం కేసీఆర్ బినామీలకు భూములు ఇచ్చేపుడు వన్య ప్రాణులు కనపడలేదా అని నిలదీశారు. 534 ఎకరాలు ప్రభుత్వం తీసుకున్నందుకు గోపనపల్లిలో 397 ఎకరాల భూమిని యూనివర్సిటీకి కేటాయించారని తెలిపారు. విద్యార్థులను రెచ్చగొట్టి కేటీఆర్ రాజకీయ లబ్ది పొందే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కోట్లాది రూపాయల భూములను కొల్లగొట్టింది బీఆర్ఎస్ నాయకులే అంటూ టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంత్రివర్గ విస్తరణపై పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. క్యాబినెట్ విస్తరణపై అభిప్రాయాలు చెప్పామన్నారు. అధిష్ఠానం నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. తాముఇప్పటి వరకు ఎలాంటి తేదీలు చెప్పలేదని తెలిపారు. సాయంత్రం ఢిల్లీకి వెళ్తున్నామని.. బీసీ సంఘాల నిరసన కార్యక్రమంలో పాల్గొంటామని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# జర్నలిస్ట్ నాయకులను ఘనంగా సన్మానించిన సేవాలాల్ సేన జిల్లా కమిటీ





**భూపాలపల్లి/ఏప్రిల్1(జర్నలిస్ట్ వార్త):** భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని కాకతీయ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ నూతన జిల్లా కమిటీ జిల్లా అధ్యక్షుడిగా ఎడ్ల సంతోష్,ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్ లు ఇటీవల ఎన్నిక కావడం జరిగింది ఈ సందర్భంగా బంజారా సేవాలాల్ సేన జిల్లా కమిటీ నాయకులు కాకతీయ ప్రెస్ క్లబ్ లో టీ.ఎస్.జె.యు జిల్లా కమిటీ నాయకులను శాలువాతో ఘనంగా సన్మానించుకోవడం జరిగిందని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన టీ.ఎస్.జె.యు జిల్లా కమిటీ ఎన్నిక కావడం వారిని ఘనంగా సన్మానం చేయడం జరిగింది మరెన్నో ఉన్నంతమైన పదవులు చేపట్టాలని మేము మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అని అన్నారు బంజారా సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు భూక్య రాజు నాయక్ ముఖ్య రూప్ సింగ్ సేవాలాల్ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రాజు నాయక్ సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షులు నగవత్ రాజేందర్ నాయక్ సేవాలాల్ సేన జిల్లా నాయకులు, ఈ కార్యక్రమంలో జర్నలిస్టు నాయకులు జిల్లా ఉపాధ్యక్షుడు బండారి రాజు,సంయుక్త కార్యదర్శి కడపక రవి,ఆర్గనైజ్ సెక్రెటరీ చంద్రమౌళి,జిల్లా నాయకులు బొల్లేపల్లి జగన్ తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణి కార్యక్రమం

### ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

### -కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలు గుండెల్లో నిలుస్తాయి





**పెనుబల్లి/ఏప్రిల్1(జర్నలిస్ట్ వార్త):** మండలం పరిధిలో చింతగూడెం గ్రామ పంచాయతీ చింతగూడెం ( ముత్త గూడెం ) గ్రామం లో రేషన్ సన్న బియ్యం ను సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పేద, మధ్యతరగతి ప్రజలకు రేషన్ ద్వారా సన్న బియ్యం అందించటం తెలంగాణ రాష్ట్ర ప్రజల్లో ఎంతో సంతోషంగా వుందన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు మాత్రమే కాదు.ప్రజలు కష్టాలు తెలుసుకొని మరెన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నది అని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు బట్టి , తుమ్మల , పొంగులేటి ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గం పామాయిల్ ఫ్యాక్టరి, లాంటి అభివృద్ధికార్యక్రమాలకు శంకుస్థాపన చేసుకున్నాంమన్నారు.త్వరలో రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మరియు జిల్లా మంత్రులు ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మరియు సత్తుపల్లి ప్రభుత్వం ఆసుపత్రి మరియు కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభం జరుగుతుంది అని తెలిపారు. బి ఆర్ యస్ పార్టీ గారడీ మాటలు, అబద్దపు మాటలు ప్రజలు ఎవరు



నమ్మకండి.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పథకాలు చూస్తూనే వున్నాము. అర్హులు కు కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు అందుతాయి.

కార్పొరేషన్ ద్వారా ఎస్సి , ఎష్టి , బీసీ , మైనారిటీ యువత కు ఆర్థిక సహాయం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుంది అని ఎమ్మెల్యే తెలిపారు.సన్న బియ్యం ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సందర్భంగా పేద, మధ్య తరగతి కుటుంబాల్లో సంతోషం చూస్తున్నాము.ప్రజలు గుండెల్లో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు నిలుస్తాయి అని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమం లో కల్లూరు మార్కెట్ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు మాధవరెడ్డి మరియు పెనుబల్లి మండలం, చింతగూడెం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ నాయకులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ చరిత్రలో నిలిచిపోయే పథకం..

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి..



(నల్గొండ) **ఏప్రిల్1(జర్నలిస్ట్ వార్త):** సన్న బియ్యం పథకం నిరుపేదల ఆత్మగౌరవ పథకమని,చరిత్రలో నిలిచిపోయే పథకమని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఉగాది రోజున ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం పథకం పంపిణీలో భాగంగా మంగళవారం ఆయన నల్గొండ జిల్లా,కనగల్ మండలం,జి.ఎడవల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామంలో నాలుగు కోట్ల 63 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ,పేదలు సైతం పెద్దల మాదిరిగానే సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చిందని తెలిపారు.

గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, తమ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులకు 20 లక్షల మందిని రేషన్ కార్డులలో పేర్లు చేర్పించడం జరిగిందన్నారు.

3 కోట్ల పది లక్షల మందికి సన్నబియ్యాన్ని ఇవ్వనున్నామని తెలిపారు.5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనున్నామని చెప్పారు.కనగల్ మండలంలో 20 ఏండ్ల కింద ఒక్కొక్కటి లక్ష రూపాయలతో తాను 500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని ,ఇప్పుడు మళ్ళీ ఐదు లక్షలతో ఇల్లు కట్టిస్తామని చెప్పారు.ఉచిత బస్సు, రైతు బీమా,రైతు భరోసా,ఎల్పిజి కనెక్షన్ లను తమ ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు.ఉచిత బస్సు సౌకర్యం కోసం ఇప్పటివరకు 4000 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు.

గత ప్రభుత్వం దక్షిణ తెలంగాణను ఎండబెట్టి ఆంధ్రకు నీళ్లు తీసుకెళ్లిందని, ఎస్ఎల్బిసిని పట్టించుకోలేదని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 4518 కోట్లు బడ్జెట్లో కేటాయించామని, ఎస్ఎల్బీసీ టన్నెల్ మిషన్ చెడిపోతే అమెరికా నుండి తెప్పించి బాగు చేయించి పనులు మొదలుపెట్టినప్పటికీ దురదృష్టవశాత్తు అటు వైపు నుండి టన్నెల్ కూలిపోవడం వల్ల పనులు ఆగిపోయాయని, సంవత్సరంలోగా టన్నెల్ పూర్తి చేస్తామని తెలిపారు.కనగల్ మండలంలో 80 కోట్ల రూపాయలతో రోడ్ల పనులు చేపట్టడం జరిగిందని,అన్ని గ్రామాలలో డ్రైన్లు, రోడ్లు వేయి స్తున్నామని,ప్రతి గ్రామంలో డ్రైన్లు వేశాకే రోడ్లు వేస్తున్నామని చెప్పారు.జి ఎడవెల్లి చెరువు అలుగు గండి మరమ్మతుకు కోటి 30 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని వారం రోజుల్లో పనులు ప్రారంభిస్తామని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం అనే మరో అద్భుత పథకం తీసుకువచ్చిందని,ఈ పథకం కింద స్వయం ఉపాధి పొందేందుకు ఏప్రిల్ 14 వరకు ప్రభుత్వం గడువు పొడిగించిందని ఒక్కొక్కరికి నాలుగు లక్షల రూపాయల వరకు స్వయం ఉపాధి పొందేందుకు అవకాశం ఉందని,అందువలన నిరుద్యోగ యువతా దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తమ ప్రభుత్వం 50 వేల ఉద్యోగాలను ఇప్పటివరకు భర్తీ చేసిందని,ఇందిరమ్మ ఇండ్ల కు పేదలను గుర్తించాలని ఆయన కోరారు.కనగల్ ఆసుపత్రిని అభివృద్ధి చేయడం జరిగిందని,పిల్లల్ని బాగా చదివించాలని, ఆరోగ్యంగా ఉండాలని, ఎడవల్లి గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలని ఆయన జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈనెల 7న బక్కతాయికుంట, నర్సింగ్ బట్ల లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు శంకు స్థాపన చేస్తున్నామని ఆయన తెలిపారు.

సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా రేషన్ కార్డుదారులు, రెసిడెన్షియల్ పాఠశాలలు, పాఠశాల,హాస్టల్ విద్యార్థులు,అందరికీ సన్న బియ్యం పంపిణీ చేసేందుకు రైతులు సన్నధాన్యాన్ని ఎక్కువగా పండించాలని, రాష్ట్రప్రభుత్వం సన్నధాన్యాన్ని ప్రోత్సహించడంలో భాగంగా గ్రేడ్ ఏ ధాన్యాన్ని 2320 రూపాయలు క్వింటాలకు చెల్లించి కొంటున్నదని,అలాగే 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని తెలిపారు.సన్న బియ్యం ఉత్పాదన తక్కువగా ఉన్నప్పటికీ రైతులు సన్న ధాన్యం ఎక్కువగా పండించినప్పుడే సన్న బియ్యం పంపిణీకి అవకాశం ఉంటుందని తెలిపారు.సన్న బియ్యం వల్ల వివిధ రకాల లాభాలు ఉన్నాయని,బ్లడ్ షుగర్ లెవెల్స్ నార్మల్ స్థాయికి తీసుకురావచ్చని, అలాగే సులభంగా జీర్ణం అయ్యేందుకు సన్న బియ్యం ఉపయోగపడతాయని చెప్పారు.అంతకుముందు మంత్రి ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.

# లఖ్‌నవూపై పంజా

### చెలరేగిన ప్రభ్‌సిమ్రన్, శ్రేయాస్
### అర్ష్‌దీపనకు మూడు వికెట్లు కింగ్స్ చేతిలో పంత్‌సేన ఓటమి



లఖ్‌నవూ: ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్ అదరగొడుతోంది. బౌలింగ్, బ్యాటింగ్‌లో తిరుగులేని ప్రదర్శన కనబర్చుతూ ప్రత్యర్థులకు సవాల్ విసురుతోంది. ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్ (34 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సర్లతో 69), కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ (30 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లతో 52 నాటౌట్) మెరుపు అర్ధసెంచరీలతో మంగళవారం లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ 8 వికెట్ల తేడాతో గెలిచింది. పంజాబ్‌కిది వరుసగా రెండో విజయం. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన లఖ్‌నవూ 20 ఓవర్లలో 7 వికెట్లకు 171 పరుగులు చేసింది. నికోలస్ పూరన్ (30 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లతో 44), ఆయుష్ బదోని (33 బంతుల్లో ఓ ఫోర్, 3 సిక్సర్లతో 41), మార్‌క్రమ్ (18 బంతుల్లో 4 ఫోర్లు, సిక్సర్‌తో 28), అబ్దుల్ సమద్ (12 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లతో 27) రాణించారు. ఛేదనలో పంజాబ్ 16.2 ఓవర్లలో 2 వికెట్లకు 177 పరుగులు చేసి గెలిచింది. నేహల్ వధేరా (25 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లతో 43 నాటౌట్) చెలరేగాడు. స్పిన్నర్ దిగ్వేష్‌కు రెండు వికెట్లు దక్కాయి. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా ప్రభ్‌సిమ్రన్ నిలిచాడు.బ్యాటర్ల దూకుడు: ఛేదనలో పంజాబ్ ఆది నుంచే దూసుకెళ్లింది. ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ లఖ్‌నవూ బౌలర్లను ఆడేసుకున్నాడు. ఎలాంటి బంతినైనా ఎడాపెడా బాదేస్తూ బౌండరీల వరద పారించాడు. శ్రేయాస్, నేహల్ వధేరా సైతం బ్యాట్లు ఝుళిపించడంతో మరో 22 బంతులుండగానే పంజాబ్ గెలుపు సంబరాలు చేసుకుంది. తొలి ఓవర్‌లోనే సిమ్రన్ 4,6తో పరుగులకు తెర లేపాడు. మరో ఓపెనర్ ప్రియాన్ష్ (8)ను మూడో ఓవర్‌లో స్పిన్నర్ దిగ్వేష్ అవుట్ చేసినా సిమ్రన్ జోరు ఆగలేదు. బిష్ణోయ్ ఓవర్‌లో అతను వరుసగా 4,4,6 బాదగా జట్టు పవర్‌ప్లేలో 62/1 పరుగులు సాధించింది. మరో ఎండ్‌లో శ్రేయాస్ చక్కటి సహకారం అందిస్తూ ఎక్కువగా ప్రభ్‌సిమ్రన్‌కే స్ట్రయికింగ్ వచ్చేలా చూశాడు. ఈక్రమంలో ప్రభు 23 బంతుల్లోనే హాఫ్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. ఈ మైదానంలో ఎవరికైనా ఇదే ఫాస్టెస్ట్ ఫిఫ్టీ కావడం విశేషం.అయితే చక్కటి షాట్లతో దూసుకెళుతున్న అతడిని 11వ ఓవర్‌లో దిగ్వేష్ దెబ్బతీశాడు. ఆ ఓవర్ తొలి బంతికి సిమ్రన్ ఆడిన స్లాగ్ స్వీప్ సిక్సర్ ఖాయమనిపించినా.. బదోని బంతిని లోనికి విసిరి రోప్ దాటాడు. అంతలోనే బిష్ణోయ్ ఆ బాల్‌ను అందుకున్నాడు. ఆ తర్వాత కూడా పంజాబ్ జోరు తగ్గలేదు. శ్రేయాసతో పాటు నేహల్ ఎదురుదాడికి దిగాడు. 14వ ఓవర్‌లో వధేరా 6,4,6తో బిష్ణోయ్ 16 రన్స్ సమర్పించుకున్నాడు. అటు శ్రేయాస్ తర్వాతి ఓవర్‌లోనే 4,6 బాదడంతో పంజాబ్ ఛేదన సులువైంది. ఇక 30 బంతుల్లో 17 రన్స్ కావాల్సిన వేళ వధేరా 16వ ఓవర్‌లోనే 6,6,4తో 16 రన్స్ రాబట్టగా.. శ్రేయాస్ సిక్సర్‌తో మ్యాచ్‌ను ముగించాడు. అలాగే 30 బంతుల్లోనే అజేయ హాఫ్ సెంచరీని కూడా పూర్తి చేశాడు.ఆదుకున్న పూరన్–బదోని: టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లఖ్‌నవూ ఇన్నింగ్స్ పేలవంగా ఆరంభమైంది. పంజాబ్ బౌలర్ల పకడ్బందీ బంతులకు 35 పరుగులకే 3 వికెట్లను కోల్పోయింది. అయితే నికోలస్ పూరన్, ఆయుష్ బదోని అండగా నిలిచే ప్రయత్నం చేయడంతో జట్టు స్కోరు ఫర్వాలేదనిపించింది. ఫామ్‌లో ఉన్న ఓపెనర్ మార్ష్‌ను పేసర్ అర్ష్‌దీప్ తొలి ఓవర్‌లో గోల్డెన్ డకౌట్‌గా అవుట్ చేశాడు. అటు మరో ఓపెనర్ మార్‌క్రమ్ మూడో ఓవర్‌లో మూడు ఫోర్లతో 13 రన్స్ రాబట్టాడు. తర్వాతి ఓవర్‌లోనే వరుసగా 4,6తో వహ్వా అనిపించినా అతడిని ఫెర్గూసన్ బౌల్డ్ చేశాడు. దీంతో రెండో వికెట్‌కు పూరన్‌తో మార్‌క్రమ్ 31 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఇక కెప్టెన్ పంత్ (2) మరోసారి తీవ్రంగా నిరాశపరిచాడు. మ్యాక్స్‌వెల్ ఓవర్‌లో అతడు చాహల్‌కు క్యాచ్ ఇవ్వడంతో జట్టు పవర్‌ప్లేలో 39/3 స్కోరుతో నిలిచింది. తొలి ఓవర్‌లోనే క్రీజులోకి వచ్చిన పూరన్ పరిస్థితులకు తగ్గట్టు ఆరంభంలో సంయమనం చూపాడు. కాస్త కుదురుకున్నాక బ్యాట్ ఝుళిపిస్తూ పదో ఓవర్‌లో 4,4,6తో చెలరేగి 15 రన్స్ రాబట్టాడు. ఆ వెంటనే స్టొయినిస్ ఓవర్‌లో 6,4 బాదాడు. కానీ అతను మరింత ప్రమాదకరంగా మారకముందే 12వ ఓవర్‌లో పూరన్‌ను చాహల్ వెనక్కిపంపాడు. దీంతో నాలుగో వికెట్‌కు బదోనితో అతను జోడించిన 54 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. అనంతరం మిల్లర్ (19) స్వల్ప స్కోరుకే వెనుదిరిగినా బదోని–సమద్ జోడీ వేగంగా ఆడి ఆరో వికెట్‌కు 47 పరుగులు జత చేర్చింది. ముఖ్యంగా సమద్ 18వ ఓవర్‌లో 6,4,4తో పాటు బదోని 4తో 20 రన్స్ సమకూరాయి. వీరి జోరుకు జట్టు స్కోరు కూడా 150 దాటింది. కానీ చివరి రెండు ఓవర్లలో పంజాబ్ బౌలర్లు నియంత్రించారు. 19వ ఓవర్‌లో పేసర్ జాన్సెన్ 8 పరుగులే ఇవ్వగా.. ఆఖరి ఓవర్‌లో బదోని, సమద్‌ల వికెట్లు తీసిన అర్ష్‌దీప్ 7 పరుగులే ఇచ్చాడు



## వీల్‌చైర్‌లోనూ ద్రావిడ్ జట్టుకు సేవలు..



రాజస్థాన్ రాయల్స్ - చెన్నై సూపర్ కింగ్స్ మధ్య మ్యాచ్‌కు ముందు ఒక అద్భుతమైన దృశ్యం అభిమానులను ఆకర్షించింది. మ్యాచ్‌కు ముందు రాజస్థాన్ రాయల్స్ కోచ్ రాహుల్ ద్రావిడ్ ఓవల్‌కి వచ్చి పిచ్‌ను వీల్‌చైర్‌లోనే పరిశీలించారు. ఇది కేవలం ఫిజికల్ డిజబిలిటీ అయినా కూడా తన బాధ్యతను వదలకుండా చేసిన పని. ద్రావిడ్ ఈ సమర్పణతో మరోసారి "ద వాల్" అన్న తన పేరు సార్ధకతను చూపించారు. ఒక స్థానిక మ్యాచ్‌లో గాయపడిన ద్రావిడ్, కాలికి గాయం అయినా కూడా తన పనిని విస్మరించలేదు. ఐపీఎల్ 2025 ప్రారంభానికి ముందు బెంగళూరులో ఈ గాయం చోటు చేసుకుంది. అయితే, గువాహటిలో మ్యాచ్‌కు ముందు బర్సాపరా స్టేడియంలో జరిగిన దృశ్యం ఇప్పుడు ఇంటర్నెట్‌ను ఊపేస్తోంది. వీల్‌చైర్‌లో ఆయన 22–యార్డు పిచ్‌కి వచ్చి దాన్ని పరిశీలించడం ఎంతో మందిని ఆశ్చర్యపరిచింది. ఈ ఘటనను కమెంటేటర్ మంజ్రేకర్, అంబటి రాయుడు గమనించి ప్రసారంలోనే ఆసక్తిగా చర్చించారు. రాయుడు చేసిన వ్యాఖ్యలు, మంజ్రేకర్ మెచ్చుకోవడం ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. ద్రావిడ్ తన కర్తవ్యాన్ని ఎంతగానో ప్రాధాన్యత ఇస్తారన్నది మరోసారి రుజువైంది. అటు మ్యాచ్ ఫలితంలో రాజస్థాన్ రాయల్స్ ఆరు పరుగుల తేడాతో చెన్నైపై విజయాన్ని సాధించింది. నితీష్ రానా 81 పరుగులతో ఆకాశాన్ని తాకిన ఇన్నింగ్స్ ఆడాడు. చెన్నై తరఫున ఓపెనింగ్‌లో రాచిన్ రవీంద్ర త్వరగా అవుట్ కావడంతోనే రన్‌చేస్‌పై ప్రభావం పడింది. చివరికి రాజస్థాన్ చేతిలో పరాజయం పాలైంది.

........

## ఆటతీరు మార్చకుండా నిలకడగా ఆడండి
### హెడ్ కోచ్ డేనియల్ వెటోరి సూచన



ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభాన్ని అద్భుత విజయంతో మొదలుపెట్టిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆ తర్వాత రెండు పరాజయాలను ఎదుర్కొంది. రాజస్తాన్ రాయల్స్‌పై ఏకంగా 286 పరుగులు చేసిన సన్‌రైజర్స్ , ఆత్మవిశ్వాసాన్ని పెంచుకున్నప్పటికీ, అనంతర మ్యాచుల్లో అదే ధోరణిలో రాణించలేకపోయింది. అయినా, జట్టుకు ముఖ్యంగా బ్యాటింగ్‌ను దూకుడుగా కొనసాగించడంలో ఎలాంటి వెనుకంజ ఉండదని హెడ్ కోచ్ డేనియల్ వెటోరి స్పష్టం చేశాడు. ఇప్పటివరకు రెండు పరాజయాలు ఎదురైనా, సీజన్ ప్రారంభ దశలో ఇలాంటివి జరిగేవే అని వెట్టోరి చెప్పాడు. ఆటగాళ్లు తమ కంబినేషన్లను అర్థం చేసుకుంటున్న సమయంలో చిన్నచిన్న పరాజయాలు సహజమని అభిప్రాయపడ్డాడు. ఒక పెద్ద వేలానికి తర్వాత వచ్చే మొదటి ఏడాది కావడంతో జట్లు ఇంకా సమన్వయాన్ని సాధించాల్సిన అవసరం ఉందని తెలిపాడు. తన మాటలలో, 'ఒక విజయం మేము సాధించలేనిది కాదు. ప్రదర్శన చేయడమే మాకు ప్రధాన అవసరం. మొదటి మ్యాచ్‌లో అద్భుతంగా ఆడిన తర్వా మేము అదే స్టైల్‌ను కొనసాగించాలని భావిస్తున్నాం. కానీ దాన్ని స్థిరంగా చేయగలమా? అనేది మాకు మిగిలిన సవాల్' అని అతను తేల్చి చెప్పాడు.

.......

## వొడాఫోన్ ఐడియాలో మరింత పెరగనున్న కేంద్ర ప్రభుత్వ వాటా

రుణ భారంతో కుదేలైన మొబైల్ టెలికం దిగ్గజం వొడాఫోన్ ఐడియా (విఐ)లో వాటాను పెంచుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. ఇప్పటికే కంపెనీలో 22.6 శాతం వాటాతో ప్రభుత్వం అతిపెద్ద వాటాదారుగా ఉండగా, కంపెనీ బకాయిపడిన స్పెక్ట్రమ్ వేలం మొత్తాన్ని తన వాటాగా మార్చుకోనుంది.ఈ క్రమంలో ప్రభుత్వం దాదాపు రూ.37 వేల కోట్ల విలువైన షేర్లను సొంతం చేసుకోనుంది. దీంతో కంపెనీలో ప్రభుత్వ వాటా 48.99 శాతానికి బలపడనున్నట్లు వొడాఫోన్ ఐడియా తాజాగా పేర్కొంది. ఈ విషయాన్ని రెగ్యులేటరీ ఫైలింగ్‌లో ప్రభుత్వం వెల్లడించింది.సెప్టెంబర్ 2021 టెలికాం రంగ సంస్కరణలు, మద్దతు ప్యాకేజీకి అనుగుణంగా వేలం బకాయిలను ఈక్విటీ షేర్లుగా మార్చుకునేందుకు నిర్ణయించినట్లు టెలికాం మంత్రిత్వ శాఖ ఫైలింగ్‌లో వెల్లడించింది.

## జిరాక్స్ షాపు నిర్వహకుడికి రూ.36.19 లక్షల జీఎస్‌టీ నోటీసు .. ?



ఒక చిన్న జిరాక్స్ షాపు నిర్వాహకుడికి ఏకంగా రూ.39.19 లక్షలు చెల్లించాలంటూ జీఎస్టీ అధికారులు నోటీసులు జారీ చేయడం చర్చనీయాంశమైంది. నోటీసు అందుకున్న వ్యక్తి ఆందోళనతో అధికారులను సంప్రదించగా, అసలు విషయం వెలుగులోకి వచ్చింది.
విషయంలోకి వెళితే.. శ్రీకాకుళం జిల్లా లావేరు మండలం భరణికం గ్రామానికి చెందిన ఎ. హరికృష్ణ, అదే మండలం వెంకటాపురం గ్రామంలో జిరాక్స్ షాపు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. అయితే అతనికి ఇటీవల ఒంగోలు వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయం నుంచి నోటీసు అందింది. అందులో మీరు ఒంగోలులో నడిపిన హనుమాన్ ట్రేడర్స్ కు సంబంధించి రూ.36.19 లక్షల జీఎస్టీ బకాయిలు ఉన్నాయని, వెంటనే చెల్లించకపోతే మీ పేరు మీద ఉన్న 15 సెంట్ల స్థలాన్ని బహిరంగ వేలం వేస్తామని పేర్కొన్నారు.ఈ నోటీసుతో షాక్ తిన్న హరికృష్ణ, శ్రీకాకుళంలోని వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయ అధికారులను కలిసి తాను ఒంగోలులో ఎటువంటి వ్యాపారం చేయలేదని వివరించాడు. తాను ఒంగోలులో 2008 నుంచి 2015 వరకు ఒక బార్ అండ్ రెస్టారెంట్ లో ఉద్యోగిగా పని చేసినట్లు తెలిపాడు.దీంతో అధికారులు విచారణ చేపట్టగా, హరికృష్ణ పేరు మీద ఒంగోలులో 2018లో తుక్కు వ్యాపారం చేసేందుకు హనుమాన్ ట్రేడర్స్ పేరుతో జీఎస్టీ రిజిస్ట్రేషన్ చేసి, దాన్ని 2019లో మూసివేసినట్లు గుర్తించారు. ఉద్దేశపూర్వకంగా పన్ను ఎగ్గొట్టేందుకు హరికృష్ణ పేరు మీద వ్యాపారం నెలకొల్పి మోసం చేసినట్లు అధికారులు తెలుసుకున్నారు.ఈ విషయంపై శ్రీకాకుళం జిల్లా సహాయ కమిషనర్ రాణీమోహన్ మాట్లాడుతూ, హరికృష్ణ చెప్పిన వివరాలను ఒంగోలు పన్నుల అధికారులకు తెలియజేశామని అన్నారు. దీనిపై విచారణ జరుగుతోందని ఆమె వెల్లడించారు.

# సన్‌రైజర్స్, హెచ్‌సీఏ మధ్య ఈ-మెయిల్స్ వివాదం

**పాసుల కోసం హెచ్‌సీఏ బ్లాక్‌మెయిల్ చేస్తోందన్న రైజర్స్**
**ఎస్ఆర్‌హెచ్ అభియోగాలను తోసిపుచ్చిన హెచ్‌సీఏ**
**ఒక బాక్సులో 50 టిక్కెట్లు ఎలా కేటాయిస్తారని ప్రశ్న**

హైదరాబాద్ :
హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అదనపు కాంప్లిమెంటరీ పాసుల కోసం తమను బెదిరిస్తోందని సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) యాజమాన్యం ఆరోపించడం దుమారం రేపుతోంది. హెచ్‌సీఏ కార్యవర్గ సభ్యుల తీరు మారకపోతే తాము హైదరాబాద్ నుంచి వేదిక తరలిస్తామని హెచ్‌సీఏలోని ప్రధాన అధికారికి ఎస్ఆర్‌హెచ్ ఈ–మెయిల్ ద్వారా హెచ్చరించినట్టు తెలుస్తోంది. అయితే తమకు ఎస్ఆర్‌హెచ్ నుంచి ఎలాంటి మెయిల్ రాలేదని హెచ్‌సీఏ ఆదివారం ప్రకటన విడుదల చేసింది. ఎస్ఆర్‌హెచ్ అభియోగాలను కూడా తోసిపుచ్చింది. అసలు ఈ వివాదం ఎలా మొదలైందన్న దానిపై పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి.
ఉప్పల్ స్టేడియంలో మొత్తం కార్పొరేట్ బాక్సుల సంఖ్య 58. ఇందులో ఒక్కో బాక్సులో అధికారికంగా 20 టిక్కెట్లు జారీ చేస్తారు. కొన్ని సందర్భాల్లో అనధికారికంగా మరో 5 నుంచి 10 టిక్కెట్లు కూడా ముద్రిస్తారని సమాచారం. ఒప్పందం ప్రకారం స్టేడియం మొత్తం సీటింగ్ సామర్థ్యంలో 10 శాతం (3,900) కాంప్లిమెంటరీ పాసులను హెచ్‌సీఏకు ఎస్ఆర్‌హెచ్ ఇవ్వాలి. ఇందులో నుంచి హెచ్‌సీఏ తమ క్లబ్‌లకు 2,832 టిక్కెట్లు ఇస్తుంది. మిగిలినవి వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, బందోబస్తు నిర్వహించే పోలీసులకు, సీఎంఓ, మంత్రులు, రాజకీయ ప్రముఖులకు హెచ్‌సీఏ ఇస్తుందని సమాచారం. భారత జట్టు ఆడే మ్యాచ్‌లకు స్టేడియంలోని మొత్తం టిక్కెట్లు హెచ్‌సీఏ ఆధీనంలోనే ఉంటాయి కాబట్టి కాంప్లిమెంటరీ పాసుల పంపకాలు సాఫీగానే జరుగు తాయి. ఐపీఎల్‌కొచ్చేసరికి స్టేడియాన్ని ఎస్ఆర్‌హెచ్‌కు అద్దెకు ఇస్తుంది కాబట్టి ఏర్పాట్లు మొదలు టిక్కెట్ల వ్యవహారం మొత్తం ఆ జట్టు యాజమాన్యం చేతిలోనే ఉంటుంది. అయితే, పదేళ్లుగా లేని సమస్య ఇప్పుడు ఉత్పన్నమవడానికి కారణం ఎఫ్12–ఎ బాక్సు టిక్కెట్ల వద్దే మొదలైందని తెలుస్తోంది.
అసలు హెచ్‌సీఏకి ఇచ్చేవి కాకుండా ఎస్ఆర్‌హెచ్ ఎన్ని కాంప్లిమెంటరీ పాసులు జారీ చేస్తోంది.. ఎన్ని టిక్కెట్లను అమ్మకానికి పెడుతుందనే దానికి లెక్కా పత్రం లేకపోవడం చర్చనీయాంశమైంది.
ఎస్ఆర్‌హెచ్ సోషల్ మీడియా ఖాతాల్లో తప్ప టిక్కెట్ల విక్రయం గురించి ఆ జట్టు యాజమాన్యం ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడం అభిమానులకు ఆగ్రహాన్ని తెప్పిస్తోంది. మ్యాచ్ టిక్కెట్ల ధరలను కూడా డిమాండ్‌ను బట్టి ఒక్కో మ్యాచ్‌కు ఒక్కో విధంగా నిర్ణయిస్తున్నారని, టిక్కెట్ ?రేట్‌ల పట్ల ఆఖరికి ఎస్ఆర్‌హెచ్ అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లో కూడా సమాచారం ఇవ్వడం లేదని ఫ్యాన్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈసారి కొత్త యాప్‌లో టిక్కెట్లు విక్రయించడం, వాటి అమ్మకాలపై సమాచారం ఇవ్వకపోవడంపై కూడా అభిమానులు విమర్శలు కురిపిస్తున్నారు. ఇకపోతే స్టేడియంలోని కొన్ని స్టాండ్లలో టిక్కెట్లు కొనుగోలు చేసి వెళ్లిన వారికి సీట్లు కూడా దొరకడం లేదని, సామర్థ్యానికి మించి టిక్కెట్లు విక్రయిస్తున్నారని, సదుపాయాలు కూడా బాగా లేవన్న ఆరోపణలు వస్తున్నాయి. మొత్తంగా హెచ్‌సీఏ–ఎసఆర్‌హెచ్ మధ్య మొదలైన కాంప్లిమెంటరీ పాసుల వివాదం ఎటు దారితీస్తుందో చూడాలి.

# దమ్ముంటే నా సినిమా బ్యాన్ చేయండి : నాగవంశీ

టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత నాగవంశీ నిర్మాణంలో వచ్చిన తాజా చిత్రం మ్యాడ్ స్క్వేర్. సూపర్ హిట్ చిత్రం మ్యాడ్ సినిమాకు సీక్వెల్‌గా వచ్చిన ఈ చిత్రం ఉగాది కానుకగా మార్చి 28న ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఈ మూవీ టికెట్ రేట్లు ఎక్కువగా ఉన్నాయని.. సినిమా బాగాలేకున్న మేకర్స్ ఫేక్ కలెక్షన్ల్ చూపిస్తున్నారని కామెంట్లు వస్తున్న విషయం తెలిసిందే. పలు వెబ్‌సైట్‌లలో ఈ సినిమాకు నెగిటివ్ రివ్యూలు వచ్చాయి. దీంతో తాజాగా ప్రెస్ మీట్ పెట్టిన నాగవంశీ.. మీడియా జర్నలిస్ట్‌లతో పాటు రివ్యూలు ఇచ్చే పలు వెబ్‌సైట్‌లపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఆ సినిమాకు తక్కువ కలెక్షన్లు వచ్చాయని అంటున్నారు. వారికి నేను సమాధానం చెప్పాలి అనుకుంటున్నా. ఎవరికి తక్కువ కలెక్షన్లు వచ్చాయి అనిపిస్తుందో నా దగ్గరికి రండి వారికి అసలు కలెక్షన్లు చూపిస్తాను. ఇదేమైన పెద్ద హీరో సినిమానా కలెక్షన్లు రాకున్న బయట హౌస్‌ఫుల్ బోర్డ్ పెట్టడానికి.. నాకు అలాంటి అవసరం కూడా లేదు. సినిమా ఆడుతున్నప్పుడు.. ఎందుకు సపోర్ట్ చేయడం లేదు. ఎందుకు నెగిటివ్ రివ్యూలు రాస్తున్నారు. నా మీద అంత పగ ఉంటే దమ్ముంటే నా సినిమాలు బ్యాన్ చేసి చూపించండి. నా సినిమా ఆర్టికల్స్ రాయకండి. నా దగ్గర యాడ్ తీసుకోకండి. అప్పుడు నేను కూడా చూపిస్తాను నా సినిమాను ఎలా ప్రమోట్ చేసుకోవాలో అంటూ నాగవంశీ చెప్పుకోచ్చాడు.





# ఇండస్ట్రీలో అలాంటి వాళ్లకే అవకాశాలు

## : పాయల్ రాజ్ పుత్ ఆవేదన

ఆర్‌ఎక్స్100 సినిమాతో ఒక్కసారిగా వెలుగులోకి వచ్చిన పాయల్ రాజ్ పుత్... ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించినా ఆశించిన స్థాయిలో గుర్తింపు తెచ్చుకోలేకపోయింది. ఈ నేపథ్యంలోనే ఆమె చేసిన ట్వీట్ చర్చనీయాంశంగా మారింది. "నటులుగా కెరీర్ ప్రారంభించడం చాలా కష్టం. ప్రతిరోజూ ఏదో ఒక అనిశ్చితి వెంటాడుతూనే ఉంటుంది. బంధుప్రీతి, వివక్ష రాజ్యమేలుతున్న ఈ ప్రపంచంలో టాలెంట్ ఉన్నా నిరూపించుకోవడం కష్టంగా మారుతోంది" అని పాయల్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇండస్ట్రీలో పేరున్న కుటుంబాల నుంచి వచ్చిన వారికే అవకాశాలు దక్కుతున్నాయని, టాలెంట్ ఉన్నా సరైన గుర్తింపు లభించడం లేదని ఆమె పరోక్షంగా వ్యాఖ్యానించింది. "ఆధిపత్య ధోరణులు ఎక్కువగా ఉండే ఈ (సినీ) ప్రపంచంలో నా శ్రమ, అంకితభావం నిజంగా ఫలితాన్నిస్తాయా అని ప్రశ్నించుకున్నప్పుడు... ఏమో అనే సందేహం కలుగుతుంది. బాగా పేరుప్రఖ్యాతులు కలిగిన ఇంటి పేర్లు కలిగిన వారికి, సమర్థులైన ఏజెంట్లు ఉన్నవారికి అవకాశాలు వెళ్లడాన్ని గమనించాను. నా ప్రతిభతో నేను ఇక్కడ నెగ్గుకురాగలనా అని ఆలోచిస్తుంటాను. అందుకే నటులుగా ఉండడం కంటే కఠినమైన కెరీర్ మరొకటి ఉండదేమో! ప్రతి రోజూ అనిశ్చితే! ఎందుకంటే ఇక్కడ బంధుప్రీతి, పక్షపాతం అనే అంశాలు ప్రతిభను తెరమరుగు చేస్తుంటాయి" అని పాయల్ రాజ్ పుత్ సోషల్ మీడియాలో ఆవేదన వ్యక్తం చేసింది. కాగా, నెటిజన్లు పాయల్ రాజ్ పుత్ కు మద్దతు పలుకుతున్నారు. ఇండస్ట్రీలో ఎవరి అండ లేకుండా వచ్చిన నటీనటులు తమ ప్రతిభను నిరూపించుకోవడానికి ఎన్నో అవరోధాలు ఎదుర్కొంటున్నారని, వారసులకు రెడ్ కార్పెట్ పరుస్తున్నారని పలువురు నెటిజన్లు సైతం కామెంట్ చేస్తున్నారు. అయితే, పాయల్ చేసిన ఈ వ్యాఖ్యలపై కొందరు సినీ విశ్లేషకులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. టాలెంట్ ఉంటే ఎవరి అండ లేకున్నా రాణించవచ్చని, అవకాశాలు రావడం అనేది వ్యక్తిగత నైపుణ్యంపై ఆధారపడి ఉంటుందని వారు అంటున్నారు.

# శోభితకు బంపరాఫర్

## తమిళ దర్శకుడు సినిమాలో అవకాశం

అక్కినేని కోడలు, నటి శోభితా ధూళిపాళ్ల బంపరాఫర్ కొట్టినట్లు తెలుస్తుంది. పెళ్లికి ముందు బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్ సినిమాలతో బిజీగా ఉన్న ఈ భామ నాగచైతన్యతో పెళ్లి అనంతరం కొద్దిరోజులు సినిమాలకు దూరంగా ఉన్న విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు మళ్లీ సినీ రంగంలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది ఈ భామ. తమిళ ప్రముఖ దర్శకుడు పా.రంజిత్ ఒక సినిమాను తెరకెక్కించబోతుండగా.. ఈ సినిమాలో హీరోయిన్‌గా శోభితా ధూళిపాళ్లకు అవకాశం దక్కినట్లు తెలుస్తుంది. తమిళ అగ్ర దర్శకుడిలలో పా.రంజిత్ ఒక్కడు. అట్టకత్తి మద్రాస్, కబాలి, కాలా, సర్పాట్ట పరంబరై, తంగలాన్ చిత్రాలతో తనకంటూ ప్రత్యేక ఇమేజ్‌ని సంపాదించుకున్నాడు రంజిత్. అయితే తంగలాన్ తర్వాత రంజిత్ వెట్టువం అనే ఒక ప్రాజెక్ట్‌ను తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో దినేశ్ హీరోగా నటించబోతుండగా.. ఆర్య విలన్ పాత్రలో నటించనున్నాడు. అట్టకత్తి చిత్రం తరువాత వీరి కాంబోలో వస్తున్న రెండో సినిమా ఇది. అయితే ఈ సినిమాలోనే శోభితా ధూళిపాళ్లను హీరోయిన్‌గా తీసుకుంటున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే శోభితకు ఇది మంచి అవకాశం అని చెప్పవచ్చు.



# విడుదలైన నాలుగురోజుల్లోనే 200 కోట్లు వసూలు

## ఎంపరాన్-2 రికార్డు



ఒకవైపు వివాదాలను ఎదుర్కోంటునే మరోవైపు బాక్సాఫీస్ వద్ద పరుగులు పెడుతుంది మలయాళ చిత్రం ఎల్ 2 ఎంపురాన్ . మలయాళీ సూపర్ స్టార్, నటుడు మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో నటించగా.. మలయాళ నటుడు, దర్శకుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ఈ సినిమాకు దర్శకత్వం వహించాడు. మంజు వారియర్ , టోవినో థామస్ కీలక పాత్రల్లో నటించారు. మార్చి 27న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఒకవైపు పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతునే మరోవైపు వివాదాల్లో చిక్కుకుంది. గుజరాత్ గోధ్రా అల్లర్లకు సంబంధించి ఒక వర్గాన్ని అవమానకరంగా చిత్రీకరించే విధంగా ఈ చిత్రంలో సన్నివేశాలు ఉన్నాయని విమర్శలు వచ్చాయి. దీంతో ఈ వివాదంపై సెన్సార్ బోర్డ్ 17 కట్స్ చెప్పడంతో పాటు మోహన్‌లాల్ కూడా క్షమాపణలు తెలిపాడు. అయితే ఎన్ని వివాదాలు వచ్చిన కలెక్షన్స్‌లో మాత్రం తగ్గట్లేదు ఈ చిత్రం. విడుదలైన కేవలం నాలుగు రోజుల్లోనే ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రూ.200 కోట్లకు పైగా వసుళ్లను రాబట్టింది. దీంతో నాలుగు రోజుల్లోనే రూ.200 కోట్ల రాబట్టిన తొలి మలయాళ చిత్రంగా ఎంపురాన్ రికార్డు నమోదు చేసింది. ఇప్పటివరకు ఈ రికార్డు 'మంజుమ్మల్ బాయ్స్' సినిమా పేరిట ఉండగా.. తాజాగా ఈ రికార్డును అధిగమించింది.

# ప్రభుత్వం విద్యను అమ్మకానికి పెట్టడం బాధాకరం

## : దర్శకుడు వేణు ఊడుగుల

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) పరిధిలోని 400 ఎకరాల భూముల్లో పర్యావరణ విధ్వంసానికి తెగబడుతున్న రేవంత్ ప్రభుత్వంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ విధ్వంసంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు పలువురు రాజకీయ నాయకులు స్పందించారు. మరోవైపు కంచ గచ్చిబౌలి భూములను పరిరక్షించాలంటూ పెద్ద ఎత్తున విద్యార్థులు ఆందోళనకు దిగారు. హెచ్‌సీయూ మెయిన్ గేట్ వద్దకు చేరుకుని నిరసన తెలుపుతున్నారు. ఇదిలావుంటే తాజాగా ఈ వివాదంపై విరాట పర్వం సినిమా దర్శకుడు వేణు ఊడుగుల స్పందించారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ.. విశ్వవిద్యాలయ భూమి ప్రస్తుతం ఉన్న విద్యార్థులతో పాటు భవిష్యత్ తరాలకు చెందినది మాత్రమే కానీ అత్యధిక ధరకు చెల్లించే వారికి కాదు. ఈ విషయం పక్కన పెట్టి ప్రభుత్వం విద్యనే అమ్మకానికి పెట్టింది. ఇది అభివృద్ధి కాదు, ఇది మన భవిష్యత్తును తాకట్టు పెట్టడం. విద్యను అందించడానికి ఉన్న స్థలలాను అక్రమంగా అమ్మేస్తుంటే ఈ అన్యాయాన్ని చూస్తూ ఉండలేము. ఈ భూ కబ్జా ఆపాలంటూ వేణు కోరారు.



# 'హిట్-3' నుంచి కొత్త పోస్టర్...

# ఊరమాస్ లుక్‌లో కిర్రాక్‌గా నాని

నేచురల్ స్టార్ నాని, డైరెక్టర్ శైలేశ్ కొలను కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'హిట్: ది థర్డ్ కేస్'. మే 1న ఈ చిత్రం విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, టీజర్ మూవీపై అంచనాలను భారీగా పెంచేశాయి. తాజాగా ఈ సినిమాకి సంబంధించి సోషల్ మీడియా వేదికగా నాని మరో కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో చేతిలో స్టైలిష్‌గా గన్ పట్టుకుని సిగరెట్ కాలుస్తూ నాని ఊరమాస్ లుక్‌లో కిర్రాక్‌గా కనిపిస్తున్నాడు. ఈ పోస్టర్‌కు 'లోడెడ్ అండ్ కుక్డ్' అంటూ క్యాప్షన్ ఇచ్చి, మరో 30 రోజుల్లో హిట్-3 వస్తుందని పేర్కొన్నారు. ఇక ఈ సినిమాలో శైలేశ్ కొలను హీరో నానిని విభిన్నంగా చూపించబోతున్నారు. ఇప్పటికే కశ్మీర్ ప్రాంతంలో కీలక సన్నివేశాలు, యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరించారు. ఇందులో నాని పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ అర్జున్ సర్కార్ పాత్రలో కనిపించనున్నారు. నాని సొంత బ్యానర్ వాల్‌పోస్టర్ సినిమాతో కలిసి యునానిమస్ ప్రొడక్షన్స్ పతాకంపై ప్రశాంతి తిపిర్నేని నిర్మిస్తున్నారు. 'కేజీఎఫ్' ఫేమ్ శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది.

